# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

నిజం News Voice of Truth


నిజం న్యూస్ ఛానల్లో పని చేయడానికి రిపోర్టర్లు కావలెను. 9848581888

## గోదారి గట్టు మీద రామచిలుకవే..

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.

సూర్యాపేట | మంగళవారం | 8-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 40 | పేజీలు: 4 | వెల: రూ.1/-



### రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు

# చేయాలన్నదే లక్ష్యం

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

- తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే
- కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వం
- 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు
- ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ

హైదరాబాద్,ఏప్రిల్7,() తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. "ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయి. గ్లోబల్ కేవబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్కు పరిమితం చేయకుండా వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం" అని శ్రీధర్ బాబు. వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్మెంటి/ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.


## యువతకు ఉద్యోగాలు ఇవ్వండి..

- ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో బీహార్లో ర్యాలీ
- బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,ఏప్రిల్7,(ఆ బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్లోని బెగుసరాయ్లో ఎన్ఎస్యూఐ నేషనల్ ఇన్ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సంవత్సరం చివరలో బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను

## తెలంగాణలో మూడు రోజులపాటు



హైదరాబాద్,ఏప్రిల్7,() తెలంగాణ ప్రజలకు బిగ్ అలెర్ట్. రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మహారాష్ట్ర నుంచి తమిళనాడు వరకు ఉపరితల ఆవర్తణ ద్రోణి కారణంగా 3 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మాత్రం ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. యా జిల్లాల్లో సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ వరకు ఎండలు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే నిజామాబాద్ లో సాధారణం కన్నా 2.2 డిగ్రీలు, ఆదిలాబాద్లో 11 డిగ్రీలు పెరిగి 41.3 డిగ్రీలు కాగా ఖమ్మంలో 27 డిగ్రీలు పెరిగి 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వివరించింది.

# జీఆర్ఎంబీ సమావేశం..

## గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ

- ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది
- ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయి
- కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదు

హైదరాబాద్,ఏప్రిల్7,(): గోదావరి నది యాజమాన్య బోర్డు (జిఆర్ఎంబీ) చైర్మన్ ఏకే ప్రధాన అధ్యక్షతన హైదరాబాద్ లోని జలసౌధలో జీఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది.ఏపీ ప్రభుత్వం సమాచారం, వివరాలు దాచి పెడుతోందని తెలంగాణ అధికారులు ఆరోపించారు. ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయని, కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం తదితర వివరాలు ఏపీ ప్రభుత్వం అందించాలని తెలంగాణ అధికారులు బోర్డును కోరారు.అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు పెదవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులపై సమావేశంలో చర్చించారు. రూ. 15




కోట్లతో తక్షణ మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిఆర్ఎంబీ కార్యదర్శి అజగేషన్ వ్యవహార శైలిని తెలంగాణ అధికారులు ప్రస్తావించారు.

## కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం..

హైదరాబాద్,ఏప్రిల్7,( ) తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ్య స్వీకారం చేస్తున్నారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్ రెడ్డి ), శంకర్ నాయక్ ( నెల్లికంటి సత్యం మల్కా కొమురయ్య , అంజి రెడ్డి)



తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# వీసాల స్వామికి బ్రహ్మోత్సవాలు..

- చిలుకూరు బాలాజీ బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- ఏప్రిల్ 07 సోమవారం నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఏప్రిల్ 7 నిజం చెపుతాం న్యూస్తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మహా నగరంలో వేంచేసి ఉన్నన్న శ్రీ చిలుకూరు బాలాజీ దేవాలయం స్వామి వారి దేవాలయం ఇక్కడ ప్రత్యేక వ్యక్తులు,సామాన్య వ్యక్తులు అనే వ్యత్యాసాలు లేవు ప్రత్యేక దర్శనలు,సాధారణ దర్శనాలు,అర్చన టిక్కెట్లు,అనే తేడాలు లేవు భగవంతుని సేవలో భక్తులందరు ఒక్కటేనని చాటుతున్న ఆలయంలో భక్తుడు చూడవలసింది దైవాన్ని మాత్రమే భగవంతునికి భక్తునికి మధ్య డబ్బు వ్యవహారం అవసరం లేదనే పద్ధతిని చిలుకూరు ఆలయం పాటిస్తోస్వామివారిని సేవించుకోవడానికి ఏలాంటి టిక్కెట్లు కొనవలసిన అవసరంలేని ఆలయం,అసలు హుండీలే లేని ప్రత్యేకమైన కోవెల అదే చిలుకూరు బాలాజీ పుణ్య ధామం ఈ ఆలయానికి 500 సం లకు మించిన చరిత్ర ఉంది స్వయం ప్రతిపత్తిని పొందిన పవిత్ర ధామమే శ్రీచిలుకూరు బాలాజీ ఆలయచిలుకూరు బాలాజీ ఆలయంలో యేడాదికి రెండుసార్లు పూలంగి, అన్నకోట బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు శ్రీరామ నవమి తరువాతి రోజు అంటే చైత్రమాసంలోని పుష్యమి నక్షత్రం రోజున బ్రహ్మోత్సవాలు మెదలుపెడతారు వారం రోజులపాటు ఈ ఉత్సవాలు పంచాహ్నిక దీక్షతో పెద్ద ఎత్తున జరుపుతారు ఈ ఉత్సవాలు అంకురార్పణతో ప్రారంభమవుతాయి ఆ తర్వాత ధ్వజారోహణం స్వామివారి కల్యాణోత్సవం,వాహన సేవలు, రథోత్సవం రోజుకో కృతువు చొప్పున నిర్వహిస్తారు చక్రతీర్థంతో ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ వారం రోజులు బ్రహ్మోత్సవ శోభతో ఆలయ ప్రాంగణం కళ కళలాడుతుందిచిలుకూరు బాలాజీ స్వామిని వీసాల బాలాజీ అని భక్తులు ప్రేమగా పిలుచుకుంటారు వీసాలు కావలసిన యువకులు స్వామివారి




సన్నిధిలో మొక్కుకుంటే వారికి వీసాలు లభిస్తుండడంతో స్వామివారు వీసాల బాలాజీగా కూడా సుప్రసిద్ధమయ్యారు తమ కోరికలు తీర్చమని స్వామివారిని దర్శించుకొని 11 ప్రదక్షిణలు చేసి మొక్కుకుంటారు. వారి కోరికలు తీరిన తరువాత 108 ప్రదక్షిణలు చేసి తమ మొక్కులు తీర్చుకుంటారుస్థల పురాణం ప్రకారం 500 ఏళ్లకు ముందు గున్నాల మాధవరెడ్డి అనే భక్తుడికి తిరుమల వేంకటేశ్వరస్వామి కనిపించి చిలుకూరులోని ఒక పుట్టలో ఉన్నానని చెప్పాడట స్వామివారు చెప్పిన ప్రదేశంలో తవ్వగా అక్కడ స్వామివారి విగ్రహం కనిపించింది అక్కడే స్వామివారికి ఆలయం నిర్మించి పూజాదికాలు చేయడం ప్రారంభించారు పుట్టను తవ్వుతున్నప్పుడు స్వామివారి విగ్రహానికి గునపం తగిలి రక్తం కారిందట స్వామి వారి విగ్రహానికి ఛాతిపై గాయం తాలూకు మచ్చ ఇప్పటికీ కనిపిస్తుంది ఇక్కడ కొలువైన స్వామివారు భక్తుల కోరికలు తీరుస్తూ,వారితో కొలుపులందుకుంటూ భాసిల్లుతున్నారు ఇక్కడ ఏకశిలలోనే శ్రీదేవి, భూదేవి వేంకటేశ్వరస్వామి ఉండటం ప్రత్యేకతగోల్కొండ సామ్రాజ్యంలో అక్కన్న, మాదన్నల కాలంలో ఆలయం అభివృద్ధి చెందింది ఆ తర్వాత కాలంలో అద్దాల మంటపం, కోనేరు నిర్మితమయ్యాయి ఈ ఆలయంలోనే 1963లో రాజ్యలక్ష్మి అమ్మవారిని ప్రతిష్ఠించారు స్వయం ప్రతిపత్తి లభించడంతో ఈ ఆలయం బాగా అభివృద్ధి చెందింది.

# పేదలకు సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్**



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్7,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గం అంతట పంపిణీ జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సైతం సన్నబియంతో భోజనం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు.దేశ చరిత్రలో మొదటిసారిగా రాష్ట్రంలో సన్నబియం పంపిణీ చేస్తుందన్నారు.తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొకరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ ఇస్తుందన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకొని కాంగ్రెస్ ప్రభుత్వని ఆదరించాలని కోరారు.సన్నబియ్యం పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది అని ఇది ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# కొనసాగుతున్న డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

**- ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 07(నిజం చెపుతాం)ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈనెల మొదటి విడత ప్రాక్టికల్ పరీక్షలను గ్రూప్ ఎ 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరగవలసిన ప్రాక్టికల్ పరీక్షలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు బహిష్కరించిన విషయం తెలిసిందే అలాగే రెండవ విడత ప్రాక్టికల్ పరీక్షలు గ్రూప్ బి 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరగవలసి ఉండగా ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వలన డిగ్రీ రెండు,నాలుగువ,ఆరవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా కళాశాలలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ మరియు విద్యార్థుల ఉపకార వేతనాలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. యాజమాన్యాలు కళాశాల నిర్వహణ లెక్చరర్ల వేతనాలు చెల్లించడానికి అప్పులు చేశాయని ఇక అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదని ఈనెల 2 నుంచి అనగా గ్రూప్ ఏ ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరించిన, ప్రభుత్వం నుండి స్పందన రాలేదని కావున ఈనెల 11న తిరగవలసిన థియరీ పరీక్షల వరకు కూడా అప్పటికి ప్రభుత్వం స్పందించకన్నట్లయితే ఈ నెల 11న నుంచి ప్రారంభం కానున్న థియరీ పరీక్షలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించారు. వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి పరీక్షలు సజావుగా సాగిలా చూడాలని దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.

# బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...

ఆలేరు ఏప్రిల్ 7 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రైల్వే అండర్ పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డు వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రజా ప్రభుత్వం లో పూర్తి చేశామన్నారు.దానితో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల,పట్టణ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఐఐటి విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ

వలిగొండ ఏప్రిల్ 7 (నిజం చెపుతాంమండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో ఐఐటీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువుగా ఉండేది. ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాల యజమాన్యానికే దక్కింది అని ఈ సందర్భంగా వారిని అభినందించారు. రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయపడుతుందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పాఠశాల చైర్మన్ తౌటమ్ నరహరి, వైస్ చైర్మన్ పనుమట్టి మురళీధర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కొంతం బిక్షపతి,



ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర వెంకటేశం, ప్రిన్సిపల్ అనురాధ, ఐఐటీ ఉపాధ్యాయులు ముత్యాల స్వామి, సాయి తేజ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# సహాయోగ్ గోశాల అక్రమాలపై విచారణ చేయాలి

**-బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ శ్రవణ్**



రాజపేట,ఏప్రిల్7(నిజంచెపుతాం) మండలంలోని చల్లూరు గ్రామంలో సహాయోగ్ గోశాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ డిమాండ్ చేశారు. సోమవారం గోశాలను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. గోవులను రైతులకు వితరణ చేస్తున్నామని గ్యాన్ ఫౌండేషన్ మార్గదర్శక గురువు అశ్విని ఒక వార్త ప్రకటన వెలువడించారు. ప్రకటన తెలుసుకొని తెలుసుకొని రైతులు, గో ప్రేమికులు గోశాలకు వెళ్ళగా, రైతులకు కాకుండా వారి సన్నిహితులకు బర్రెలు, దున్నపోతులను ఇవ్వడం జరిగిందని. దీంతో చుట్టుపక్కల రైతులకు నిరాశతో వెనుదిరిగారని బజరంగ్ దళ్ కార్యకర్తలు చొరవచేసుకోవడం తో పొంతన లెని సమాధానాలు చెప్తూ రైతులకి దున్నపోతులే వితరణ చేస్తాం అని నిర్వాహకులు చెప్తున్నారని,గత కొద్ది సంవత్సరాలుగా చల్లూరు గోశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి గో ప్రేమికులని గోశాలలోనికి అనుమతించడం లేదని చల్లూరు గోశాలలో ఉన్నటువంటి గోవులను ఇతర ప్రాంతాలకు అడాప్షన్ పేరుతో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన కూడా వారి వ్యవహార శైలి మారలేదని ఇకనైనా గోశాల నిర్వాహకులు తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గౌరాయిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దుశెట్టి పవన్ కుమార్,బజరంగ్ దళ్ చల్లూరు గ్రామ సంయోజక్ మాటూరు వివేక్,నీల చందు,బాలు, పులి మహేష్,గవ్వల సాయి,జెట్టా వినోద్,పులి కనకరాజు, కొన్నే సాయి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో యువతి ఆత్మహత్య...



చౌటుప్పల్,ఏప్రిల్ 7 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాంనగర్ లో అనారోగ్యంతో గుండ్ల మౌనిక(25)అను యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 07.04.2025న మధ్యాహ్నం 2:00 గంటలకు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాంనగర్ కు చెందిన మృతురాలి తండ్రి గుండ్ల రామచంద్రయ్య వృత్తి రిత్య పోలీస్ స్టేషన్ సమీపంలో ఫుట్ పాత్ పై పండ్ల వ్యాపారి,తనకు ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు సంతానం కలరు.కుమారుడు మరియు పెద్ద కుమార్తె వివాహం జరిగిందని,తన చిన్న కూతురు గుండ్ల మౌనిక గతంలో అఖిల్ నేత్రాలయం చౌటుప్పల్ టౌన్ నందు రిసెప్షనిష్టు గా పనిచేసి గత నాలుగు నెలల నుండి ఇంటి వద్దనే ఉంటున్నది.అయితే మౌనికకు గత సంవత్సరం నుండి ఎర్ర రక్త కణాలు తగ్గుతూ పెరుగుతూ ఉండడంతో నీరసంగా ఉంటుందని మరియు ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఇంటి వద్ద ఉంటూ ప్రిపేర్ అవుతున్నది. అయితే తాను తేదీ 07 /04 /2025 నాడు ఉదయం 10:30 సమయంలో పండ్లు అమ్మడానికి గాను వెళ్ళగా,తన కొడుకు నాగరాజు కోడలు శోభ రాణి వారి డ్యూటీ కి వెళ్ళినారు.తన భార్య లక్ష్మమ్మ నన్ను మధ్యాహ్నం అన్నం తినడానికి గాని ఇంటికి పంపించడానికి సుమారు మధ్యాహ్నం 12:30 సమయంలో మా పండ్లు కొట్టు వద్దకు వచ్చింది.అప్పుడు తన కూతురు మౌనిక ఒక్కతే ఇంట్లో ఉన్నదని,తాను తన భార్యను పండ్లు కొట్టు వద్ద ఉంచి మధ్యాహ్నం ఒకటి గంటల సమయంలో మా ఇంటికి వెళ్లగా ఇంటి తలుపులు అన్ని పెట్టి ఉన్నాయి తన కూతుర్ని పిలిస్తే పలక పోవడంతో తను తలుపులు పగలకొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా తన కూతురు హాల్లో సీలింగ్ ఫ్యాన్ కి చున్నితో ఉరివేసుకొని ఉండగా తాను వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో తన కుమార్తె బ్రతికి ఉన్నదని అంబులెన్స్ సహాయంతో చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తీసుకుని సుమారు మధ్యాహ్నం 1:35 తన కూతురు పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే తన కూతురు మృతి చెందినదని ధ్రువీకరించారన్నారు.తన కూతురి మృతికి కారణం ఏమనగా తన కూతురు ఆరోగ్యం గత సంవత్సరం నుండి సరిగ్గా లేక ఈ విషయంలో ఆమె మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు.తన కూతురు మరణం పై వారికీ ఎటువంటి అనుమానం లేదు కావున ఎట్టి విషయంపై విచారణ జరిపి తగిన చర్య తీసుకోవాలని కోరారు.

# శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవమూర్తులకు చక్రస్నానం...

**- శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం పరిసమాప్తి**

**- దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి**



చౌటుప్పల్ ఏప్రిల్ 7 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనిశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ కార్యక్రమాలు సోమవారం ఉదయంతో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవమూర్తుల చక్రస్నానంతో ఉత్సవ పరిసమాప్తి జరిగింది.ఈ కార్యక్రమం వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మరియు ధర్మకర్తలు,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం,వర్కాల వెన్నెల రవి గౌడ్ లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి (గురుస్వామి) మాట్లాడుతూ గత 20 రోజులు నుండి పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీ సభ్యులు కష్టపడి శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు దాతల సహకారంతో,పట్టణ ప్రముఖుల సహకారంతో నిర్వహించిన సందర్భంలో భక్తుల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. అనుకున్న దానికంటే వేలాదిగా భక్తులు శ్రీ సీతారాముల కల్యాణానికి రావడం చాలా సంతోషాన్నిచ్చిందని,ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులను ఆహ్వానించిన వెంటనే కార్యక్రమానికి రావడం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ తరఫున దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడానికి ధన,వస్తు రూపేన సహకరించిన దాతలు అందరికీ శ్రీ సీతారాముల ఆశీస్సులు ఉండాలని వారి కోరుకున్న కోరికలను నెరవేర్చాలని ఆ సీతారామచంద్ర స్వామిని ప్రార్థిస్తూ దేవాలయ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.త్వరలోనే శ్రీ సీతారాముల ఒడిబియ్యం దేవాలయంలో వండడం జరుగుతుందని తెలియజేశారు.

# 15న చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్..

**- మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ**

**- బీసీ ఉద్యమంలో నవశకం మన ఆలోచన సాధన సమితి**

**- బీసీల రాజ్యాధికారమే లక్ష్యం**



చౌటుప్పల్ ఏప్రిల్ 7 (నిజం చెపుతాం):మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు (ఎంఏఎస్ఎస్) అధ్యక్షతన 15-04-2025, సాయంత్రం 4:00 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే ఆవిర్భావ సభ ఉన్నందున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నాయకులు రమనగోని శంకర్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ఆధ్వర్యంలో మన ఆలోచన సాధన సమితి (ఎంఏఎస్ఎస్)వాల్ పోస్టర్స్,స్టిక్కర్స్ మరియు కరపత్రాలు, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీ లు రాజకీయంగా, ఆర్థికంగా,మరియు అన్ని రంగాలలో వెనుకకు నెట్టివేయడం జరిగిందని, రాష్ట్రంలో సగభాగమైన కుల వృత్తుల మీద ఆధారపడిన బీసీ కులాల ఉనికి ప్రశ్నార్థకమైన భవిష్యత్తు దృశ్య మన ఆలోచన రూపంలో తెలంగాణ సమాజం ముందుకు వస్తుందని అన్నారు.సగటు మనిషి ప్రయాణం ఒక్క అడుగుతో మొదలవుతుంది అదే ఏప్రిల్ 15 హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అడుగులో అడుగు వేసి మన ఆలోచన సాధన సమితి చైతన్యంతో బీసీ ఉద్యమంలో నవశకాన్ని ఆవిష్కరించుకుందామని,తెలంగాణ సమాజం ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపక సభ్యులు గోద మల్లికార్జున్ గౌడ్, వడ్డేపల్లి దశరథ సాగర్,దుడుకు గోవర్ధన్ నేత,గట్టు మొగులయ్య, తెలంగాణ యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాస్ యాదవ్,జెల్ల రమేష్, ఉష్కాగుల నాగరాజు గౌడ్,గోద పెద్ద లింగస్వామి గౌడ్,జిట్టా జనార్ధన్ యాదవ్, మునుకుంట్ల శివ గౌడ్,రావుల శంకర్ రజక,రావుల మల్లేష్ రజక మరియు బీసీ నాయకులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లగూడెం పెద్దమ్మ గుడిలో చోరీ...

**- బంగారు,వెండి ఆభరణాలు మాయం**

చౌటుప్పల్,ఏప్రిల్ 7 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్లగూడెం లోని పెద్దమ్మతల్లి ఆలయంలో అభరణాలు చోరీ ఐన ఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దమ్మ గుడి అధ్యక్షులు అన్యాలపు నరేష్ స్థానిక చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఈ ఘటనపై ఫిర్యాదు చేశారని తెలిపారు.కుట్లగూడెం గ్రామానికి చెందిన కొండ కనకయ్య అనే వ్యక్తి ఎప్పటిలాగే గుడి శుభ్రం చేయడానికి సోమవారం ఉదయం 6:00 గంటలకు ఆలయం వద్దకు చేరుకోగా పెద్దమ్మ తల్లి ఆలయం తలుపులు విరగొట్టి ఉండగా దొంగతనం జరిగిందన్న అనుమానంతో అతను గ్రామానికి చెందిన కంచర్ల రాజు పంతులు మరియు సీత మధుకు ఈ విషయాన్ని ఫోన్ ద్వారా తెలుపగా వాళ్లు సుమారు 8:00 గంటలకు వచ్చి చూడగా అమ్మవారి మెడలో ఉన్న తులం పావు బంగారం గొలుసు,మరియు పావు తులం ముక్కుపుడక, దాదాపు ఒక కిలో వెండి కిరీటం,అరకిలో వెండి ప్లేటు లు కనిపించడం లేదని తెలిపారు.ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తకపోయారు.కావున ఈ విషయంపై విచారణ జరిపి అట్టి వస్తువులను వెతికి అప్పగించగలరని గుడి చైర్మన్ తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక...



**- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాదవ్, ఐపీస్.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రియల్ 7 :- ఈరోజు ఈ కార్యక్రమమునకు 62 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కాకినాడ సిటీ. శివపార్వతుల కళ్యాణం చూద్దాం రారండి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రియల్ 7 :-స్థానిక సాంబమూర్తి నగర్, వెంకటేశ్వర నగర్ లో వేంచేసి ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆలయ స్థాపన వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం పురోహితులు పుల్లేటికుర్తి సుబ్రమణ్య శివాచార్య తెలియజేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేపు అనగా మంగళవారం ఉదయం స్వామివారికి, అమ్మవారికి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు విచ్చేస్తున్నారని కళ్యాణ మహోత్సవం అనంతరం భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ జరుగును అని కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి కల్యాణం తిలకించి ఆ పార్వతీ పరమేశ్వరుల కృపా కటాక్షాన్ని, స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని తెలిపారు.

## ఇకపై స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రియల్ 7 :- కాకినాడ జిల్లా కేంద్రంలో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయని కాకినాడ అర్బన్ జాయిన్-1సబ్ రిజిస్ట్రార్ ఆర్. వి. రామారావు పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కాకినాడ,అమలాపురం, రాజమహేంద్రవరం జిల్లా కేంద్రాలలో ఈ స్లాట్ బుకింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మిగిలిన ప్రాంతాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎప్పటిలా ఆఫ్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని అన్నారు. కక్షిదారులు తేదీ, సమయం ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకుని నిర్దేశించిన సమయానికి వస్తే అర గంటలో రిజిస్ట్రేషన్ పూర్తయి, ఒరిజినల్ దస్తావేజులు ఇస్తారన్నారు. బుక్ చేసుకున్న సమయానికి కక్షిదారులు రాలేకపోతే అదే రోజున కార్యాలయ పనివేళల్లో వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చునని అన్నారు. అదే స్లాట్ బుకింగ్ మరుసటిరోజు ఉపయోగించుకోవడానికి రూ. 200/-చలనా కట్టి పునరుద్ధరణ చేసుకోవచ్చునన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కక్షిదారులకు వేచి ఉండే సమయం ఆదా అవుతుందన్నారు. మిగిలిన సేవలు యధాతథంగా జరుగుతాయని తెలిపారు.

## కలెక్టర్ గ్రీవెన్స్కు 478 అర్జీలు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)ఏప్రిల్ 7: - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నిర్ణిత గడువులో వ్రు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారించే లక్ష్యంతో ప్రతి సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణడ్వీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసరావు, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ కేవీ రామలక్ష్మి ఇతర

# ప్రజా సమస్యలకు మూలం, గత ప్రభుత్వ దుర్మార్గాలు, అవినీతే : మాజీమంత్రి ప్రత్తిపాటి...

**- శాశ్వత అధికారమనే అహంకారంతో వైసీపీనేతలు యథేచ్ఛగా అవినీతి, భూ కబ్జాలు చేశారు : ప్రత్తిపాటి.**

**- సెంటు పట్టాలు, డ్వాక్రారుణాల స్వాహా, భూ ఆక్రమణల్లో మాజీమంత్రి, ఆమె కుటుంబ పాత్ర, ప్రమేయంపై సమగ్ర విచారణ జరపాలి : పుల్లారావు**

**- అధికారులు ప్రజలకు న్యాయం చేస్తే, మాజీమంత్రి బాగోతాల్లో మిగిలిన 99శాతం కూడా రాష్ట్రానికి తెలుస్తాయి : పుల్లారావు**

**- ప్రజలిచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో వేగంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యమివ్వండి : ఎంపీ కృష్ణదేవరాయలు**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 07గత ప్రభుత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో అవినితి మంత్రి ఆధ్వర్యంలో జరిగిన అవినీతి, అరాచకాలు, దుర్మార్గాలు, భూ కబ్జాల నుంచే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని, అధికారంతో ఏమైనా చేయొచ్చనే అహంకారంతో విర్రవీగిన వైసీపీప్రభుత్వ దారుణపాలన ప్రభావం నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో సోమవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎంపీ లావు కృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జేసీ సూరజ్ ధనుంజయ్, ఆర్.డి.వో మధులత, డి.ఆర్.వో మురళి మరియు జిల్లా ప్రధాన అధికార యంత్రాంగం హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

### శాశ్వత అధికారమనే అహంకారంతో దారుణాలకు పాల్పడ్డారు...

శాశ్వతంగా తామే అధికారంలో ఉంటామన్న అహంకారంతో వైసీపీనేతలు అనేక దారుణాలకు పాల్పడ్డారని, కూటమిప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందున్న నమ్మకంతో వైసీపీ బాధితులు తమసమస్యల్ని బయటకు చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వైసీపీ బాధితుల్లో కేవలం శాతమే బయటకు వచ్చారని, ఇంకా 99 శాతం రావాల్సి ఉందన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర ప్రధానాధికారులు బాధ్యత తీసుకొని ప్రజల సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వంపై జనాలకు నమ్మకం, విశ్వాసం కలుగుతాయని, అప్పుడే మిగిలిన వారు కూడా తమసమస్యల్ని బహిర్గతపరుస్తారని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతిమంత్రి అనుచరులు చాలామంది ఇప్పటికే భయంతో రాష్ట్రాలు దాటి పారిపోయారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకు అన్యాయంచేసిన అలాంటివారిని శిక్షిస్తేనే ప్రభుత్వంపై సదభిప్రాయం ఏర్పడుతుందన్నారు.

### మాజీమంత్రి, ఆమె కుటుంబసభ్యుల అవినీతి, మోసాల వల్లే ప్రజలకు బాధలు...

మాజీమంత్రి మామ ప్రజలకు ఉపయోగపడే రోడ్డు తనదని నమ్మించి, తిరిగి తానే జనానికి రాసిచ్చినట్టు నాటకమాడితే, ఆయన కొడుకేమో ఆ రోడ్డు తమదేనంటూ న్యాయస్థానాల్లో స్టే తీసుకొస్తాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ఎవరి వాదన నిజమో తెలియాలంటే ఇలాంటప్పుడు ప్రజల సాక్షిగా అధికారుల ముందుకు రావాలని, అప్పుడే నిజానిజాలు బయటపడతాయని ప్రత్తిపాటి చెప్పారు. పసుమర్రు గ్రామస్తులు రోడ్డు ఆక్రమణపై కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదే అందుకు నిదర్శనమని, ఆ రోడ్డు కథేంటో తేల్చి గ్రామస్తులకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి సభాముఖంగా కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా సెంటు పట్టాల పేరుతో జరిగిన భూసేకరణలోని లొసుగుల్ని కూడా బయటపెట్టి ఆ ఊరి రైతులకు న్యాయం చేయాలన్నారు.. ఏ సమస్య మూలాల్లోకి వెళ్లినా ఎక్కడో ఒకచోట మాజీమంత్రి, ఆమె కుటుంబ పాత్ర, ప్రమేయం ఉంటుందని, దాని ప్రభావమే నేటికీ ప్రజలు పడుతున్న బాధలని ప్రత్తిపాటి తెలిపారు. డ్వాక్రా మహిళలు బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాల్ని కాజేసిన వ్యవహారంపై కూడా విచారణ జరిపించి, అసలు దొంగలెవరో కనిపెట్టి కఠినంగా శిక్షించాలని ప్రత్తిపాటి కలెక్టర్ని ఆదేశించారు. నియోజకవర్గవ్యాప్తంగా రూ. 4 కోట్లవరకు కాజేసినట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. ఈ విధంగా అందిన చోటల్లా అడ్డగోలుగా అరాచకాలు చేయబట్టే అడ్రస్ లేకుండా పోయారన్నారు

### సమస్యల పరిష్కారం..అధికారులు బాధ్యతగా భావించాలి

ప్రజలు ఫిర్యాదులు ఇచ్చారు...తీసుకున్నాం..మన పని.. అయిపోయింది అన్నట్టు కాకుండా అధికార యంత్రాంగం బాధ్యతతో పనిచేసి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. గత ప్రభుత్వంలో మాదిరి ఏకపక్షంగా ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేయకుండా, న్యాయం ఎవరిది.. తప్పు ఎవరు చేశారు..అసలు సమస్య ఎక్కడ ప్రారంభమైందో ఆలోచించి బాధితులకు న్యాయం చేయాలని మాజీమంత్రి సూచించారు. ఒకసారి తమదృష్టికి వచ్చిన సమస్య, తిరిగితిరిగి మరుగున పడిపోకూడదని, అలానే మరొకరి దృష్టికి వెళ్లకుండా, చట్టబద్ధంగా దాన్ని పరిష్కరించాలన్నారు. కోర్టువివాదాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వైపు నుంచి చేయాల్సింది కచ్చితంగా చేస్తే, ఏ సమస్య అయినా త్వరితగతిన పరిష్కారమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు.

### పల్నాడు జిల్లాకు మంచి కలెక్టర్ వచ్చారు...

ముఖ్యమంత్రి పల్నాడు జిల్లాకు మంచి కలెక్టర్ని నియమించారని, ఆయన ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే సమస్యలపై వేగంగా స్పందిస్తున్నారన్నారు. అధికారులంతా ఐక్యంగా పనిచేస్తే ప్రజల్లో వారికి మంచి గుర్తింపు లభిస్తుందని, తద్వారా ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందని పుల్లారావు స్పష్టం చేశారు.

### ప్రజా సమస్యల పరిష్కారంలో వేగంతో పాటు నాణ్యత కూడా ఉండాలి : ఎంపీ లావు కృష్ణ దేవరాయలు...



నియోజకవర్గాల వారీగా ప్రజావేదిక నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్ని అధికారులు వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు సూచించారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 14,598 ఫిర్యాదుల ప్రజల నుంచి వచ్చాయని, వాటిలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని ఎంపీ తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో వేగంతో పాటు నాణ్యత కూడా సక్రమంగా ఉండాలని, రెవెన్యూ .. భూ వివాదాలకు సంబంధించి వివిధ కాగితాలు కావాలని ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పడం సరైన పద్ధతి కాదని ఎంపీ స్పష్టంచేశారు ముఖ్యంగా భూ వివాదాల పరిష్కారంలో అధికారులు లోతైన దర్యాప్తు చేయాలని, భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరిష్కారమార్గాలు సూచించాలని ఎంపీ ఆదేశించారు. 2, 3నెలల్లో ప్రజలకు పూర్తి న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు.

### అర్జీదారుతో మాట్లాడితేనే సమస్య తీవ్రత తెలుస్తుంది : కలెక్టర్ అరుణ్ బాబు

చిలకలూరిపేట నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 300ల అర్జీలు వస్తే, వాటిలో 150కు పైగా రెవెన్యూ (భూసమస్యలు) ఫిర్యాదులే ఉన్నాయని పల్నాడుజిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. వాటిలో ఎక్కువగా సర్వే ఫిర్యాదులే ఉన్నాయన్నారు. భూ వివాదాల పరిష్కారంలో తాను అధికారులకు మొదటినుంచీ ఒకటే చెబుతున్నానన్న కలెక్టర్, తమ దృష్టికి అర్జీ వచ్చినప్పుడు ఏ అధికారి అయినా అర్జీదారుతో మాట్లాడి,వారు చెప్పేది వినాలని, అప్పుడే సమస్య తీవ్రత తెలుసుందన్నారు. ప్రత్తిపాటి పుల్లారావుకి సమస్యలపై మంచి అవగాహన ఉందని, ఆయన అనుభవం సమస్యల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందనే వాస్తవాన్ని అధికారులు గమనించాలని కలెక్టర్ తెలిపారు.

# ఏపీయూడబ్ల్యూజే ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో లస్సి-మజ్జిగ పంపిణీ

**- ముఖ్య అతిథులుగా పాల్గొని పంపిణీ చేసిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:07చిలకలూరిపేట:వేసవిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల దాహార్తి తీర్చటానికి ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మజ్జిగ, లస్సీ అందజేయడం అభినందనీయమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు,పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రత్తిపాటి పుల్లారావు గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఏపీయూడబ్ల్యూజే అనుబంధంమైన ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఫిర్యాదు దారులకు మజ్జిగ, లస్సీ లను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వార్త సేకరణ విధులతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా జెసి జి. సూరజ్ ధనుంజయ్,డి ఆర్ ఓ మురళి, నరసరావుపేట ఆర్డీవో మధులత,ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్,ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ దరియావలి పలువురు అధికారులు నాయకులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే నాయకులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐవీ సుబ్బారావు సేవా కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు ఫిర్యాదుల దినోత్సవం లో తాము వచ్చిన ఫిర్యాదుదారులకు అధికారులకు మజ్జిగ లస్సీ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏపీయుడబ్ల్యూజే పిలుపుమేరకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కొచ్చర్ల చందు, నాదెండ్ల సుందర్ బాబు, రావిపాటి రాజా, పెనుమల మనోహర్, కొండపాటి రమేష్, కొనికి సాంబశివరావు, నరసింహల శ్రీకాంత్, శివ,అధికారులు పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఈ సమస్యను పరిష్కరించేది ఎప్పుడు...

**౨ ఎప్పుడూ చూసినా ట్రాఫిక్ సమస్యే**

**౨ పట్టించుకోని కార్పొరేషన్,పోలీస్ శాఖలు**

మచిలీపట్నం,ఏప్రిల్7, నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో. జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలోనీ కొన్ని ప్రాంతాలలో సమయా పాలన లేకుండా ఎప్పుడు చూసినా ట్రాఫిక్ సమస్యే కనపడుతోంది. ప్రధాన రహదారుల్లో ఉదయం,సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్యలు ఉండటం సర్వ సామాన్యం. కానీ కొన్ని ప్రాంతాలలో మాత్రం సమయా పాలన ఉండటం లేదు,ఎప్పుడూ పడితే అప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పట్టణంలోని ప్రధాన కూడలి కోనేరు సెంటర్ కు నాలుగు వైపులా వానిధ్య సముదాయాలు వున్నాయి. వివిధ రకాల షాపులు పెద్ద సంఖ్యలో కూడా వున్నాయి. దానికి తోడు చాలా ఇరుకైన రోడ్లు. జనసంచారం చాలా ఎక్కువ. ఇటువంటి పరిస్థితుల్లో ఉదయం లేదు మధ్యాహ్నం లేదు ,అలాగే సాయంత్రం లేదు రాత్రి వేళ లేదు ఎప్పుడు పడితే అప్పుడు వస్తువులను ఎగుమతి,దిగుమతి చేయటానికి లారీలు వస్తుంటాయి. రోడ్డుపై ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు లారీలు,ఆటోలు పెట్టీ సరుకులను దించటం,ఎక్కించటం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా బెల్లం కోట్లు సందు,బొగ్గులకోట్లు సందుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు అంతా ఇంతా కాదు. బొగ్గుల కోట్లు సందు ఐతే మరీ దారణం రోడ్డును ఆక్రమించి చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు సాగిస్తున్నారు. తోపుడు బండ్లను ఎవరి ఇస్టాను సారం వాళ్ళు రోడ్డుపై పెట్టుకొని వ్యాపారాలు చేస్తున్నారు. దానికి తోడు సరుకులు తీసుకు వచ్చే వాహనాలతో



మరో ఇబ్బందులు. రొడ్డు పైన అడ్డంగా వాహనాలను నిలిపి గంటల తరబడి ఉంచుతున్నారు. ఈ సమయంలో అటు వచ్చే ప్రజలకు నరకమే కనిపిస్తుంది. అదే విధంగా బెల్లంకోట్లు సందు పరిస్థితి ఈ విధంగానే వుంటోంది. వేల మంది ప్రజలు తిరిగే రహదారుల్లో ఎప్పుడు చూసినా ఈ ట్రాఫిక్ సమస్య ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. పోలీస్,కార్పొరేషన్ అధికారులు ఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపటం లేదని ద్వజమెత్తు తున్నారు. సంవత్స రాలు తరబడి ఇదే తంతు కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏమలక్ష్మి ఇతర





ఏటూర్ నాగారం(ములుగు) ఏప్రిల్7 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు గౌరవ ప్రాజెక్ట్ అధికారిచిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (3) దరఖాస్తులను ఎమ్.రాజ్ కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఏవో.ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.1. చెరుకూరు గ్రామం వాజడు మండల్ ములుగు జిల్లా కి చెందిన యాలం పగిడయ్య తండ్రి పేరు రోషయ్య గిరివికాశం పథకం క్రింద బోర్ వెల్ మంజూరి చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు.

2. రామ చెంద్రపురం గ్రామం వెంకటాపురం మండల్ ములుగు జిల్లా కి చెందిన %జూ%. రజిత మరియు (42) మంది గ్రామస్థులు గ్రామ పంచాయతి కి మంజూరి అయినా గిరిజన పరస్పర సహాకార ఇసుక రీచ్ లను రద్దు చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు.

3. తీగల వేణి గ్రామం. గూడూరు మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందిన తాజా మాజీ సర్పంచులు గూడూరు మండలం లోని కొల్లాపూర్ తీగలవేణి. అప్పారాజుపల్లి గ్రామం లో క్రింద చేసిన పనుల బిల్లులు చెల్లింపులు గూర్చి దరఖాస్తు చేసినారు. కార్యక్రమం లో .వి. శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐ. టి డి ఏ. ఏటూరునాగారంఏ. అనిల్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్. డి. సి. ఐ. టి. డి. ఏ ఏటూరునాగారం గారు.ఎస్.జెగన్ మోహన్ రెడ్డి ఐటీఐ ఏటూరునాగారం.వెంకన్న డిప్యూటీ తహసీల్దార్ ఆర్ ఓ ఎఫ్ ఆర్. శేషి కుమార్ జూనియర్ అసిస్టెంట్ జీ.సీ.సీఏటూరునాగారం.మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# జతెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నర్సంపేట మినీ స్టేడియం మరియు బాయ్స్ హై స్కూల్ ఈవినింగ్ గ్రౌండ్ విద్యార్థుల ప్రతిభ.

**- బెస్ట్ కోచింగ్ అవార్డు మరియు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అందుకున్న కరాటే కోచ్ ఎస్ కే జానీ మాస్టర్**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 7(నిజం న్యూస్).ఆదివారం రోజున తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు చీప్ అడ్వైజర్ జ్యూరీ. చీప్ కో ఆడిటర్ తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స టీవీ. అశోక్ కుమార్,కన్వీనర్ మాస్టర్ ఎండీ యాకూబ్ పాషా వరంగల్ జెమినీ టాకీస్ ఆపోజిట్ ఏవివి కాలేజ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన కరాటే పోటీలలో ముఖ్యఅతిథిగా సిపి వరంగల్ సన్ ప్రీత్ సింగ్ రావడం జరిగింది.కరాటే పోటీల్లో పలు జిల్లాల కరాటే మాస్టర్లు మరియు 572 మంది కరాటే విద్యార్థులు నాన్ స్టాప్ రెండు గంటల పాటు పోటీలలో పాల్గొనగ నర్సంపేట జీ ఎస్ కే డి ఇండియా నర్సంపేట స్టేడియం మరియు బాయ్స్ హై స్కూల్ ఈవినింగ్ గ్రౌండ్ విద్యార్థులు మరియు కరాటే షేక్ జానీ మాస్టర్, పి శ్రీనాథ్, పి. మహేష్ మాస్టర్లు విద్యార్థులు కటాస్ ఈవెంట్స్ విభాగంలో నాన్ స్టాప్ రెండు గంటల ప్రాక్టీస్ లో అత్యంత ప్రతిభను కనపరిచిన పాత.సిరిన్, నల్లబెల్లి సుచిత్, రామగిరి విగ్నేష్, పుట్టపాక నిశాంత్ సాయి,గుగులోతు. సమత,సచిన్ రాజ్,పి సాయి తేజ,నాడెం తేజను మదర్స్ ల్యాండ్ స్కూల్ చైర్మన్ పి.రమేష్ శ్రీ చైతన్య ప్రిన్సిపల్ నవీన్ రావు, ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్ గారికి బెస్ట్ కోచింగ్ అవార్డు తెలుగు బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డ్స్ అవార్డింగ్ రావడం సంతోషకరమని వారు అన్నారు.జీ ఎస్ కే డి ఫౌండర్ పి.వెంకటేశం మాస్టర్ మరియు మదర్స్ లాండ్ హై స్కూల్ చైర్మన్ పి. రమేష్ శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రావు మరియు ఉపాధ్యాయ బృందం వీరికి అభినందనలు తెలియజేశారు.

# పీజీ విద్యార్థుల గోస పై - గర్జించిన విద్యావేత్త

**-బహుజనవాది, డాక్టర్ వివేక్.**

**- డి ఎస్ ఎఫ్ ఐ చేస్తున్న పోరాటానికి స్పందించిన డాక్టర్ వివేక్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి. ఏప్రిల్ 7, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పీజీ కళాశాలకి సొంత భవనం లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు.గత ప్రభుత్వాలు పీజీ కళాశాలకు స్థలం కేటాయించిన,భవనం నిర్మించాలని ఆదేశాలు జారీ చేసిన విద్యా వ్యవస్థపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో సమాధానం చెప్పాలి.20 మంది లెక్చరర్లు ఉండాల్సిన చోట ఇద్దరితో నడిపిస్తే విద్యార్థులను మోసం చేయడమేఅనిమండిపడ్డారు.2013 లో ఎస్ ఎఫ్ సి (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు) కింద ఏర్పాటు చేసిన ఈ కళాశాలకు 5 సంవత్సరాల నిండగానే యు జి సి గైడ్లెన్స్ ప్రకారం రెగ్యులర్ చేయాలి - రెగ్యులర్ చేయడం లేదు అంటే విద్యా వ్యవస్థ పై పూర్తిగా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లే.పీజీ కళాశాల పై క్లుప్తంగా వివరణ ఇచ్చిన డాక్టర్ వివేక్,పీజీ కళాశాల తక్షణమే ఏర్పాటు చేయాలి - లేనియెడల ఉద్యమం చేయాల్సి వస్తుంది.

# భూపాలపల్లి పంచాయతీ కార్యదర్శుల బదిలీలను రద్దు చేయాలని ఎమ్మెల్యే గండ్ర కి వినతి పత్రం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 7: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు జరుగుతున్న నేపథ్యంలో ఇట్టి ప్రక్రియ నిలిపివేయాలనీ భూపాలపల్లి జిల్లాలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మిమ్మల్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్చిన విధంగా నియోజకవర్గం కాకుండా మన భూపాలపల్లి నియోజకవర్గంలోని మండలాలకు బదిలీ చేయాల్సిందిగా ఆదేశిస్తానని, మీరు పెట్టిన డబ్బులు మీకు వచ్చేలా చర్యలు తీసుకుంటానని, మీ విధులకు ఎటువంటి ఆటంకం కలవకుండా ప్రశాంతమైన వాతావరణం లో మీరు ఉద్యోగం చేసుకునేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ అధ్యక్షులు బాలవేణి రాంబాబు,ప్రధాన కార్యదర్శి ఇందారపు రాములు, కోశాధికారి తోట నరేష్, అధ్యక్షులు సమ్మయ్య, స్టేట్ జాయింట్ సెక్రెటరీ నరేష్, మహిళా విభాగమ అధ్యక్షురాలు సునంద తదితరులు పంచాయతీ కార్యాలయంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి...

**- వేసవికాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో త్రాగునీరు సరఫరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.**

**- "రాజీవ్ యువ వికాస పథకం" దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ నమోదు వివరాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలి.**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7,( నిజం న్యూస్)సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.%రా%కురవి మండలం, రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిందని ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసారు.గూడూరు మండలం, ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు మండలంలో అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు.తొర్రూరు మండలం కాకతీయ కాలనీకి చెందిన దాసరోజు వినోద తాను నిరుపేద కుటుంబానికి చెందిన వారిని అని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేశారు.జిల్లాలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకం లో ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టు పిల్లలకు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో విద్య కల్పించాలని దరఖాస్తు చేశారు.ఈ సోమవారం రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు (37), డి ఆర్ డి ఏ (5), వ్యవసాయం, (3) బీసీ వెల్ఫే ర్ (2), పంచాయతీరాజ్ (4), ఇలా వివిధ విభాగాలకు చెంది చెందిన మొత్తం (75) దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారుఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీ రామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి,ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్ లు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలుకు ఇస్తే దర్జాగా కబ్జా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి.!

**- ఎమ్మార్పీఎస్ - ఎల్ హెచ్ పి ఎస్ - ఏ హెచ్ పి ఎస్ (తుడుండెబ్బ) - ఎంఎస్పి (మహాజన సోషలిస్ట్ పార్టీ) ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రం తహసిల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా.**

**- ఎం ఆర్ పి ఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.**

**- సర్వే నంబర్ 153 లో 6 ఎకరాల భూమిని రక్షించాలని, మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన నేతలు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్7, (నిజం న్యూస్).బయ్యారం మండలం కొత్తపేట శివారు దుబ్బ గూడెం సమీపంలోని కాటమయ్య దేవాలయం సమీపంలో సర్వేనెంబర్ 153 లోని సుమారు 6 ఎకరాల భూమిని, అగ్రవర్ణానికి చెందిన బండి సైదులు బండి నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా, కౌలు రూపంలో తీసుకొని యజమానికి బెదిరించి భయభ్రాంతులను చేసి ఆ యొక్క భూమిని అక్రమించుకున్నాడు.ఆ భూములను ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలని సోమవారం బయ్యారం మండలంలో ఎం ఆర్ పిఎస్ - ఎల్ హెచ్ పి ఎస్ - ఏ హెచ్ పి ఎస్ (తుడుండెబ్బ)- సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆపీసు ఎదుట ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు..అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,తుడుండెబ్బ నాయకులు విక్రమ్ లు మాట్లాడుతూ..ఈ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం, వన్ ఆఫ్ 70 చట్టం, పిసా చట్టం ఉన్న అమలు లో వున్న ఆ చట్టాలను తూట్లు పొడుస్తూ, స్థానిక తాసిల్దార్ కి అనేకసార్లు దరఖాస్తులు సమర్పించిన, స్థానిక తాసిల్దార్ పట్టించుకోవడం లేదనీ ఆవేదనవ్యక్తంచేశారు.ఐటిడిఏ కోర్టు, ఆర్డిఓ కోర్టు, హైకోర్టు ఈ భూమి గిరిజనులకే చెందుతుంది అని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు వచ్చి 25 సంవత్సరాలు అవుతున్న కూడా స్థానిక తాసిల్దార్ ఆ భూమినీ ఆక్రమించిన అగ్రవర్ణాలకు చెందిన బండి సైదులును బండి నరేష్ లను ఆ భూమి నుండి ఖాళీ చేయించడం లేదు, ఇప్పటికీ 25 సంవత్సరాల అవుతున్న ఎందుకు అగ్రవర్ణాలకు సపోర్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు. మానుకోట జిల్లా అధికారుల్లారా! మీరు ప్రజలకు సేవ చేయడానికి వచ్చారా? అగ్రవర్ణాల దగ్గర డబ్బులు సంపాదించుకోవడానికి వచ్చారా? డబ్బులు సంపాదించుకోవడానికి వస్తే అగ్రవర్ణాల ఇంట్లో పని చేయండి ప్రజలు కట్టించిన ఆఫీసులో పని చేయకండి అని హెచ్చరించారు.2016లో కోర్టులు తీర్పులిచ్చిన స్థానిక కోర్టును చట్టాలను ధిక్కరిస్తూన్నారు. అని, తాసిల్దార్ పట్టించుకోవడం లేదు. అని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిల పేరయ్య ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ తెలిపారు. అధికారులు గనుక ఈ భూమిని స్వాధీనం చేసుకోకపోతే,మా సంఘాల ఆధ్వర్యంలో మేమే భూమిని అక్రమించుకొని పేదలందరికీ గుడిసె లేపించి పేదలకు పంచుతామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , ఆర్డిఓ , స్థానిక తహసిల్దార్ , స్పందించకపోతే మీపై సస్పెండ్ అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి (మహాజన సోషలిస్ట్ పార్టీ)జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంటా శ్రీనివాస్, లంబాడి హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు భద్రు నాయక్, జిల్లా నాయకులు గుగులోతు మంగీలాల్ నాయక్, సోమోజీ నాయక్, చంద్రశేఖర అజాద్ నాయక్, జవహర్లాల్ నాయక్,రమేష్ నాయక్ ,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివ వర్మ ,కున్సోత్ రమేష్ నాయక్, ప్రసాద్ నాయక్,కొప్పుల కిరణ్ కుమార్, రవి ,కందిపాటి బిక్షపతి ,నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్,రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి లో సంజీవని హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 7: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంజీవని ఈఎన్టీ చిల్డ్రన్ హాస్పిటల్ ని డాక్టర్లు దివింజర్ రెడ్డి, స్పందన రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతనంగా హాస్పిటల్ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఆస్పత్రి యాజమాన్యానికి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు డివింజర్ రెడ్డి, స్పందన రెడ్డి , ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ 15 రోజుల పాటు ప్రజలకు ఉచిత ఓపి సేవలు అందిస్తామని ప్రజలందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అనంతారం గ్రామంలో ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్...

**- పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం "సన్న బియ్యం పంపిణీ".**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7, ( నిజం న్యూస్) మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో గార్లపాటి శ్రీనివాస్ – మంగమ్మ ఇంట్లో లో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల వితాల్లోవెలుగులునిపేందుకుఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలుఆకలితోబాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామ రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ... ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తమతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి, మాజీ వార్డ్ కౌన్సిలర్ కోడి శ్రీను,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జిలుగుల భాస్కర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సునావత్ రాజేష్ నాయక్, ఎంఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ చంటి, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణికి 35 దరఖాస్తులు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్7 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద దళితుని శవానికి దహన సంస్కారాలు చేసిన పీజేఎఫ్ చైర్మన్ అయిలి మారుతి

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 7: భూపాలపల్లి జిల్లా, మండలం, గొల్లబుద్ధారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మెండే లచ్చయ్య కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం చనిపోవడం జరిగింది. కనీసం వారికి ఉండడానికి ఇల్లు లేదు, తినడానికి తిండి లేదు, గుడిసె పై కవర్లు కప్పుకొని ఉంటున్నారు. లచ్చయ్య చనిపోవడంతో వారి కుటుంబం దగ్గర అతని అంతక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేకపోవడంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ కి ఫోన్ చేసి ఏడుస్తూ వారి పరిస్థితి చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, టీం సభ్యులతో కలసి ఆ ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి నేను ఉన్నాననే భరోసా కల్పించి మెండే లచ్చయ్య అంతక్రియలు తన సొంత ఖర్చులతో జరిపించడం జరిగింది అలాగే ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారి కూతురి చదువు విషయంలో గానీ భవిష్యత్తులో పెళ్లి విషయంలో గానీ అన్ని



విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లబుద్ధారంలోని గ్రామ పెద్దలు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ ని అభినందించారు.

# మాత, శిశు సంరక్షణ అత్యంత ముఖ్యం

**- ఆరోగ్యకరఆరంభాలుబిఆశాజనక భవితవ్యాలు"అనే నినాదంతో ముందుకు.**

**- ప్రజారోగ్యానికి మూల స్తంభం తల్లి బిడ్డల ఆరోగ్యం.**

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ రవి రాథోడ్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.07, (నిజం న్యూస్)ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, మానవ ఆరోగ్య హక్కును కాపాడేందుకు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందనీ అందుకే ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినంగా జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందనీ ఆయన అన్నారు.ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు ఆందోళనకర స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో, మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమని కావున ఈ సంవత్సరం "ఆరోగ్యకర ఆరంభాలు– ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ముందుకు వచ్చిందనీ తెలుపుతూప్రజారోగ్యానికి ములస్థంభం తల్లి బిడ్డల ఆరోగ్యం, తల్లి బిడ్డల ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం కుటుంబాల, ప్రభుత్వాల, నైతిక బాధ్యత మాత్రమే కాదు, సమాన, సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు అత్యవసరమన్నారు.అనంతరం జిల్లా వైద్యాధికారులతో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ, జిల్లాను అగ్రభాగంలో ఉంచేందుకు క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి.రాజు, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, శ్రీనివాస్, ఎన్ హెచ్ ఎం డి పీ ఓ నీలోహన, సౌమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న పుష్కరాల పనులన్ని మే 4వ తేదీ వరకు పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

మహదేవపూర్, (భూపాలపల్లి) ఏప్రిల్ 07(నిజం చెపుతాం)సోమవారం మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగు దొడ్ల పనులను పరిశీలించి, అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈ.ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే నెలలో కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పనుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని త్వరిత గతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మరుగు దొడ్లు, మంచి నీరు,



పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటు చేయాలని మే 4వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు, దేవస్థానం ఈ.ఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగానియమితులైన గాడిపెల్లి చరణ్ గౌడ్...

మహబూబా బాద్ టౌన్ రిపోర్టర్, ఏప్రిల్ .7, ( నిజం న్యూస్).



మహబూబాబాద్ యువజన కాంగ్రెస్పట్టణ అధ్యక్షులుగా నియమితులైనగాడిపెల్లి చరణ్ కాంగ్రెస్ పార్టీ కోసంఅహర్నిశలు అలుపెరుగనికార్యకర్తగాపనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అధిత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన వారిలో చరణ్ ఒక్కరు.గత ఏడాది జరిగిన ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల గెలుపులో కృషి చేసి పార్టీ గుర్తింపు పొందారు.

ఈ మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, ఉత్తర్వులు జారీ చేశారు.మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి,నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహబూబాబాద్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,గాడిపెల్లి చరణ్ మాట్లాడుతూ,ఈ అవకాశాన్ని కల్పించిన డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి కి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్య ఉమ మురళి నాయక్ కి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ కి, అసెంబ్లీ ప్రెసిడెంట్ గార్లపాటి సాయి తేజ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నన్ను గుర్తించి ఈ అవకాశాన్ని నాకు కల్పించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# ఏప్రిల్ 8న అఖిలభారత నిరసన దినం పాటించండి

తొర్రూరు ఏప్రిల్ 07(నిజం చెప్పుతాం)నేడు స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం తొర్రూరు పార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు మతపరమైన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు దేశ కార్మిక వర్గం భద్రత కోసం,మంచి వేతనం కోసం కార్మిక యూనియన్ల హక్కుల కోసం ఉద్యమిస్తుంటే మరోవైపు రైతులు గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ, ఋణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే, భూమిలేని పేద రైతులు భూమి కోసం ఆదివాసీలు అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జల్– జంగల్ – జమీన్ రక్షణ కోసం పోరాడుతున్నారు.. ఈ పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్, బిజెపి, బజరంగ్దళ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1773లో చనిపోయిన ఔరంగాజేబు సమాధి గొడవను రేకెత్తించి అమాయక హిందూ ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని వీరన్న వాపోయారు. ఇంకా తొర్రూరు సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్ మాట్లాడుతూ హిందుత్వ ఫాసిజం కార్మిక వర్గం వ్యవసాయ రంగం పైన కాకుండా విద్య రంగంపైన కూడా తనదైన శైలిలో ప్రభావాన్ని చూపిస్తుందనీ చిన్నతనం నుంచే పిల్లల మెదడులలో మతపరమైన విద్వేషాన్ని నింపి మతాల మత్తును బలవంతంగా పిల్లల భవిష్యత్తు



పైన పెను ప్రమాదం చూపించే విధంగా విద్యారంగాన్ని తయారు చేస్తుందని, ఇది దేశ భవిష్యత్తుపై తీవ్రమైన పెను ప్రమాదాన్ని చూపిస్తుందని నవీన్ హెచ్చరించారు.కార్మిక వర్గం,రైతులు విద్యార్థులు,యువత ఆదివాసి,దళితులు హిందుత్వ ఫాశిష్టశక్తులను అణిచివేసేందుకు బహిరంగంగా పోరాడాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ నాయకులు గజ్జి యాకన్న,బంధు రాములు కే.ఉప్పన్న, చెడిపల్లి రాములు కొమురయ్య,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేతబిటి రణదీవే స్ఫూర్తితో ఉద్యమిస్తాం

**- 35వ వర్ధంతిలో ప్రవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి.**




మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, ఏప్రిల్ 7,( నిజం న్యూస్)సోమవారం ప్రైవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సిఐటియు ఆధ్వర్యంలో బీటీ రణదీవే 35వ వర్ధంతి కార్యక్రమం ఎన్ ఎన్ నగర్ సెంటర్లో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ప్రవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కార్మికుల హక్కుల సాధన కోసం కార్మిక హక్కుల కోసం కార్మికులనుఒక తాటిపై తీసుకువచ్చిన మహానేత అన్నారు. సిఐటియు కార్మిక సంఘం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన నాయకుడు అన్నారు. జాతీయ సంఘం సిఐటియు అధ్యక్షుడిగా పనిచేసి సమాజంలో దోపిడి వ్యవస్థలకు వివక్షతకు వ్యతిరేకంగా బొంబాయి టెక్స్టైల్స్ కార్మికుల సమ్మె ఇండియన్ తిరుగుబాటు సమ్మె రైల్వే కార్మికుల పోరాటం తెలంగాణ సాయుధ పోరాటానికి కార్మిక సంఘ నాయకునిగా మద్దతు ముఖ్య పాత్ర పోషించి పెట్టుబడిదారి వ్యవస్థ దోపిడి వ్యవస్థ నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేయాలని పెట్టుబడిదారీ సమాజానికి వ్యతిరేకంగా కార్మికులతో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి నా ఘనుడు అన్నారు బీటీ రణదీవే స్ఫూర్తితో కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాల ఉపేంద్ర. జంగ కళావతి. వీరనేని సుధాకర్. షేర్ల శ్రీనివాస్. బోనగిరి దేవేందర్, జంగం సైదులు. బుల్లెద్దు మధు, బి రాజు, పి భిక్షపతి, ఎస్ కే రెహనా, ఎస్కే రహీం, ఎస్కే మైబు, ఎస్కే కాజా, సిహెచ్ రవి, అంజయ్య, శ్రీను, నిజ్జు. పిఎన్ఎం కళాకారుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 7:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏటూరు నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. సంఘ అధ్యక్షులు శ్రీ కూనూరు అశోక్ గౌడ్ గారు మరియు సంఘ డైరెక్టర్ వంగపండ్ల రవి గారు గోగుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ధాన్యము కొనుగోలు కేంద్రం ఉద్దేశించి రైతులకు తగు సూచనలు వివరించారు ఈ యొక్క ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమునకు సంఘ సీఈఓ అల్లి గౌరమ్మ గారు మరియు సంఘ సిబ్బంది అజ్మద్ పాష రైతులు మరియు హమాలీ ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది



# రజతోత్సవ సభకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నిరంజన్ రెడ్డి

**- ఏదుల మరియు రేవల్లి మండల లో సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారి**





ఏదుల మండలం రిపోర్టర్ 07 (నిజం చెపుతాం)టిఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా వనపర్తి తెలంగాణ భవన్ నందు ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ లో ఈ నెల 27 న భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేయనున్న టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభ" కు వనపర్తి జిల్లా ప్రజలు వాడ వాడన, గ్రామ గ్రామాన వెలదిగా తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.దానికి అనుగుణంగా మండల సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచాలని పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. దానికి అనుగుణంగా ఈ నెల 10వ తేదీన ఏదుల మరియు రెవల్లి మండలలో సమావేశాలు నిర్వహించాలని ఆయా మండల నాయకులతో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ ముఖిగా చర్చించడం జరిగింది.

# 985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు...

**- ఏదుల రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి లింకు కెనాల్ ఏర్పాటు**
**- వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 07 (నిజం చెపుతాం)పదివేల కోట్లతో నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి.వనపర్తి నియోజకవర్గం లో త్వరలోనే రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి లో, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది,చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత పాలకులు వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువగా చేశారని...సమవుజ్జి గురించి మాట్లాడేవారు అవినీతిలో కాకుండా అభివృద్ధిలో సమవుజ్జిగా ఉంటే ఎంతో బాగుండేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు 15 నెలల కాలంలో 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. నియోజకవర్గంలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ తో ఒక్క చుక్క నీరు కూడా నియోజకవర్గానికి రాదని అలాంటి ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్ ఏర్పాటుచేసి వనపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పదివేల కోట్ల రూపాయలతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.నియోజకవర్గంలో పలు మండలాలలో 30 పడకల ఆసుపత్రులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుఅద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయ లక్ష్యంతో సొంత భవనాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి నిరుపేద సైతం సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యాన్ని పొందాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.మహిళా అభ్యున్నత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందని ఇందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల బలోపే దానికి సంఘాలను భాగస్వామ్యం చేస్తూ ఆర్టీసీ బస్సుల కొనుగోలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.త్వరలోనే మహిళల భాగస్వామ్యంతో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులతో పాటు, మండలానికో అధునాతన పాఠశాలలను నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 207 లబ్ధిదారులకు 2,07,24,012 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.అదేవిధంగా 791 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 2,07,63000 విలువగల చెక్కులను ఆయన అందజేశారు.కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 70 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (నిజం చెపుతాం):– ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జడ్పీ సీఈఓ సాయాగౌడ్ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

**- కార్యకర్తలకు సింగిరెడ్డి దిశా నిర్దేశం**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 07 (నిజం చెపుతాం)కే.సి.ఆర్ వల్లే తెలంగాణకు స్వేచ్ఛ,స్వపరిపాలన సిద్ధించింది. ప్రజా సంక్షేమమే పరమావధిగా కె.సి.ఆర్ పాలన సాగింది.బి.ఆర్.ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి కె.సి.ఆర్ నాయకత్వములో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది.భారీగా తరలివచ్చిన కార్యకర్తలకు నిరంజన్ రెడ్డి దిశ నిర్దేశం చేస్తూ,రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు గ్రామగ్రామాన సమావేశాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను,ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు.25ఏండ్ల బి.ఆర్.ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరుకున్నారూ. తెలంగాణ ఆస్తి కె.సి.ఆర్ అని 14ఏండ్ల ఉద్యమ చరిత్ర,10ఏండ్ల అధికారంలో తెలంగాణ కె.సి.ఆర్ నాయకత్వములో సుభిక్షంగా మారిందని కొంతమది కుట్రలు కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో అభిమానం తగ్గలేదని అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని కె.సి.ఆర్ విలువ బి.ఆర్.ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చింది అని అన్నారు.20రోజులలో నాయకులు మండల,గ్రామ సమావేశాలు పార్టీ పతాక ఆవిష్కరణ చేసి సభ విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు ఎల్లపుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలలో పాలుపంచుకోవాలని అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.రజతోత్సవ సభ విజయవంతంతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు రైతు బంధు రైతు రుణ మాఫీ రైతు భరోస,మహిళలకు 2500, తులం బంగారం,నిరుద్యోగ భృతి వంటి అంశాలు ప్రజలకు వివరించాలని అన్నారు.రజతోత్సవ సభ విజయవంతంతో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని సకల జనులు బి.ఆర్.ఎస్ వైపు చూస్తారని నిరంజన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మూడు రోజుల జైలు శిక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (నిజం చెపుతాం):– ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తి లావుడ్య రాజుని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు సోమవారం హాజరు పరచగా అహ్మద్ మొయినుద్దీన్ మెజిస్ట్రేట్ 3 రోజులు జైలు శిక్ష విధించారు. ఎవరైనా వ్యక్తులు మద్యం తాగి వాహనం నడిపినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశాలు జారీ

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 07 (నిజం చెపుతాం) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.వరి కోతలు ప్రారంభమైన అన్ని హ్యాబిటేషన్లలో కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, టర్పాలిన్ లు, గన్ని బ్యాగులు, ధాన్యం శుభ్రం చేసే మిషన్లు లేదా ఫ్యాన్ లు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కోపరేటివ్ అధికారి, డిఆర్డీఓ, వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారి కొనుగోలు కేంద్రాలను సందర్శించి కనీస సదుపాయాలు ఉన్నాయా లేవా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దాదాపు 462 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళికలు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో ఆత్మకూరు, కొత్తకోట, అమరచింత, మదనపూర్ లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లును తహసిల్దార్, సివిల్ సప్లై అధికారులు స్వయంగా సందర్శించి మిల్లు సామర్థ్యం, పని చేస్తుందా లేదా అన్ని సదుపాయాలు ఉన్నాయా, బ్యాంక్ డిపాజిట్ వంటి అన్ని చూశాక ధృవీకరణ అనంతరం మాత్రమే మిల్లుకు ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.యాసంగిలో వనపర్తి జిల్లాలో 148, 596 ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగింది. ఇందుకు గాను 4.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయడం జరిగింది. ఇందులో స్థానిక అవసరాలు, నేరుగా మిల్లులకు అమ్ముకోవడం వంటివి పోను దాదాపు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను రానున్నట్లు తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేసి సరిగ్గా ఉన్న మిల్లులకు కేటాయింపు పోను మిగిలిన ధాన్యాన్ని గోదాముల్లో నిక్షిప్తం చేసే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, పిడిడిఆర్డిఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, కోపరేటివ్ అధికారి బి రాణి తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బోడుప్పల్ లో వివిధ డివిజన్ లో జరుగుతున్న అక్రమ సెల్లార్లు మరియు అనుమతులు లేని బహుళ అంతస్తులు నిర్మాణాలు వక్స్ బోర్డులో అక్రమ నిర్మాణాలు, షడ్ నిర్మాణాలు షట్టర్ల రోడ్డు కబ్జా చేసి నిర్మాణాలు జరుగుతున్న వాటి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సిపిఐ నాయకులు సిహెచ్ మోహన్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి కి సంబంధించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 07 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 30 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.తహసిల్దార్లు రేషన్ షాపులను తనిఖీ చేయాలి.జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పై పర్యవేక్షణ ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడా దొడ్డు బియ్యం, సన్న బియ్యం కలిపి పంపిణీ చేయవద్దని సూచించారు. అలాంటి పనులు ఎక్కడైనా చేసినట్లు తీరితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని సదరు రేషన్ షాపు డీలర్ లైసెన్స్ క్యాన్సల్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తాసిల్దార్లు తప్పకుండా రేషన్ షాపులను విజిట్ చేసి తనిఖీలు చేయాలన్నారు.అదేవిధంగా మరికొద్ది రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం కాబోతోందని, దాన్ని కొనుగోలు కేంద్రాలను కూడా తహసిల్దారులు సందర్శించి పర్యవేక్షణ ఉంచాలన్నారు.అదేవిధంగా కొత్త రేషన్ కార్డుల ఎంక్వయిరీ ప్రక్రియ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**- ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షుడు మార్నెని ఫణీంద్ర ఆధ్వర్యంలో,**
**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ ఏప్రిల్ 7( నిజం చెపుతారు) ఉప్పల్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు మార్నని ఫణీంద్ర ఆధ్వర్యంలో స్వైవాక్ పక్కన రాఘవేంద్ర కాలనీ మెయిన్ రోడ్డు మీద ఉప్పల్ డివిజన్ భారత్ జనతా పార్టీ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ ఏప్రిల్ 6,1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ గడిచిన 45 సంవత్సరాలలో ఎంతోమంది బిజెపి సీనియర్ నాయకులు వారి భుజస్కందాల మీద పార్టీ జెండా మోసి పార్టీని పటిష్ట పరచడం జరిగింది కాబట్టి వారి ఆలోచన విధానాన్ని మనం ఆచరణలో పెట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనమందరం అడుగు వేయాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రెవెల్లి రాజు భీగ వికల్ రావు ముదిరాజ్ బింగి దశరథ్ గౌడ్ జాజుల నాగేష్ గౌడ్ బలవంత చారి మేకల దయాసాగర్ రెడ్డి శ్రీధర్ గుప్తా ఈగ లక్ష్మణ్ పంజాల శ్రవణ్ గౌడ్ శామీర్పేట హనుమంత్ రెడ్డి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి మేకల దయాసాగర్ రెడ్డి నామఅనిత మద్దెలపద్మ శ్రీనివాస్ ముదిరాజ్ ఆకుల రిషికేష్, ఆడెపు రమేష్ దువ్వాక రమేష్ , బన్నీ శ్రీనివాస్, బూత్కూర్ రాము గౌడ్ సతీష్ గౌడ్ స్వామి గౌడ్ రాజు చారి దయాకర్ రెడ్డి బందుల వెంకటేష్,రాహుల్, సునీల్ రవికాంత్ శారద, ప్రభ, బాలమణి, వాణి,తదితరులు పాల్గొన్నారు


# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**- ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షుడు మార్నెని ఫణీంద్ర ఆధ్వర్యంలో,**
**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ ఏప్రిల్ 7( నిజం చెపుతారు) ఉప్పల్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు మార్నని ఫణీంద్ర ఆధ్వర్యంలో స్వైవాక్ పక్కన రాఘవేంద్ర కాలనీ మెయిన్ రోడ్డు మీద ఉప్పల్ డివిజన్ భారత్ జనతా పార్టీ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ ఏప్రిల్ 6,1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ గడిచిన 45 సంవత్సరాలలో ఎంతోమంది బిజెపి సీనియర్ నాయకులు వారి భుజస్కందాల మీద పార్టీ జెండా మోసి పార్టీని పటిష్ట పరచడం జరిగింది కాబట్టి వారి ఆలోచన విధానాన్ని మనం ఆచరణలో పెట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనమందరం అడుగు వేయాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రెవెల్లి రాజు భీగ వికల్ రావు ముదిరాజ్ బింగి దశరథ్ గౌడ్ జాజుల నాగేష్ గౌడ్ బలవంత చారి మేకల దయాసాగర్ రెడ్డి శ్రీధర్ గుప్తా ఈగ లక్ష్మణ్ పంజాల శ్రవణ్ గౌడ్ శామీర్పేట హనుమంత్ రెడ్డి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి మేకల దయాసాగర్ రెడ్డి నామఅనిత మద్దెలపద్మ శ్రీనివాస్ ముదిరాజ్ ఆకుల రిషికేష్, ఆడెపు రమేష్ దువ్వాక రమేష్ , బన్నీ శ్రీనివాస్, బూత్కూర్ రాము గౌడ్ సతీష్ గౌడ్ స్వామి గౌడ్ రాజు చారి దయాకర్ రెడ్డి బందుల వెంకటేష్,రాహుల్, సునీల్ రవికాంత్ శారద, ప్రభ, బాలమణి, వాణి,తదితరులు పాల్గొన్నారు


# ఉప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం...





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ఏప్రిల్ 7 (నిజం చెపుతారు)ఉప్పల్ పట్టణ ప్రాంతంలో గల అతి పురాతనమైన, సుమారుగా 650 సంవత్సరాలకు పూర్వంనుండి గల శ్రీ శ్రీ శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్ల దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా, ప్రతి సంవత్సరంలాగే ఈయేడు కూడా దేవాలయం వెలుపల ఉన్న కల్యాణమండపం ప్రాంగణంలో అర్ధరాత్రి నిర్వహించిన శ్రీ సీతారాములోరి కళ్యాణమహోత్సవ ఘట్టాన్ని భక్తుల కొలాహలాల మధ్య అంగ రంగ వైభవంగా దేవాలయ పండితుల వార్యదే నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఇట్టి కల్యాణమహోత్సవానికి భద్రాద్రి శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్ల ముత్యాల తలంబ్రాలు ఇట్టి దేవాలయానికి భద్రాద్రి సీతారాములోరి వార్ల తరపున ఈయొక్క దేవాలయానికి పంపడం ఆనవాయితీ,ప్రతి సంవత్సరంలాగే 7 రోజుల పాటు శ్రీరామ నవమి మహోత్సవాలను దేవాలయ ధర్మకర్తల కమిటీ ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి దేవాలయాన్ని సుమారు 11 సంవత్సరాల క్రితం వ్యాపారవేత్త, దేవాలయ ముఖ్యభక్తుడు అయిన, శ్రీ చెరుకూరి. శ్రీధర్ దంపతులచే కోట్లాది రూపాయలు వెచ్చించి పునర్నిర్మించడం జరిగింది..ఇట్టి అతి పూరాతనమైన, మహిమాన్వితమైన దేవాలయాన్ని సుదూర ప్రాంతాలనుండి విశేషంగా భక్తులు సందర్శించి వారియొక్క ఇహ పర సంసారిక భాదల నుండి విముక్తికల్పించుకొంటారు

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**
**- ఘనంగా మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ( నిజం చెపుతాం)భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని, విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని ఎస్పీ అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదరభావం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ ఐ. నరసింహా, ఆర్ఎస్ఐ. శివశంకర్, ఎస్సై. సునీత, ఎస్ బి, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది, ఆర్ముడు రిజర్వు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదారం గ్రామంతో విడదీయరాని అనుబంధం,బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 7 ( అనిజం చెపుతాంక) శ్రీరామ నవమి సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం మాదారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల బహుమతుల ప్రదానోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పావని జగ్గయ్య యాదవ్ సి ఐ పరుషరామ్ తో కలిసి ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మాట్లాడిన సుదర్శన్ రెడ్డి, కష్టపడి పనిచేస్తూ జీవితంలో ఎదగాలని పోరాటం చేసే మాదారం గ్రామం ఆదర్శనీయం.చెడు వ్యసనాలకు దూరంగా గొప్ప పరిణతిని ప్రదర్శించే మాదారం గ్రామం.పేద్ద ఎత్తున బలహీన వర్గాల ప్రజలున్న మాదారం గ్రామం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి.చరిత్రలో మసకబంటా కొన్ని పేజీలు ఉండాలి,పదవతరగతి కూడా పూర్తి చేయని సచిన్ టెండూల్కర్ ప్రపంచ క్రికెట్ చరిత్రలో అగ్ర క్రికెటర్ మహిళలు ఎందులో కూడా తక్కువ కాదు అని నిరూపిస్తూ అంతరిక్ష యానంలో కల్పనా చావ్లా మొదలుకొని అంకుశాపూర్ లాంటి కుగ్రామం నుండి ప్రపంచ 7 ఎత్తైన శిఖరాలను అదిరోహిస్తున్న పడమటి అన్వితా రెడ్డి లాంటి వారు యువతకు ఆదర్శం. మనిషి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి. భూసేకరణలో మాదారం గ్రామం లో భూములు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం పోరాటం చేసి ఇప్పించగలిగానుకరోనా విపత్కర పరిస్థితుల్లో నా ప్రాణాలను లెక్కచేయకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకున్నాను.అన్ని మౌలికసదుపాయల కల్పనకు అన్ని రకాలుగా సహాయం చేయగలిగాను.విద్యా, క్రీడల్లో ఉన్నత స్థానాలకు చేరుకునేలా ముందుకుసాగాలి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు

# మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యపై జలమండలి సంతోష్ తో సమావేశమైన కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 ( నిజం చెపుతాం) మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంచినీరు సరఫరా సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ తో సమావేశమైన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సమావేశంలో మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వెంకటేశ్వర స్వామీ ఆలయం, రాజీవ్ నగర్, కృష్ణానగర్ రోడ్నం1%ఉ%7 డ్రైనేజీ, ఇంద్రనగర్ ఫేజ్-1 గాంధీ విగ్రహం వెనకాల, వేసవి కాల దృష్ట్యా మెరుగైన మంచినీటి సరఫరా కోసం మరి కొన్ని జంక్షన్ల ఏర్పాటు కాలనీలలో మంచినీరు సరఫరా డ్రైనేజీ సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ తో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమావేశమై వినతి పత్రం అందజేసిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. తాగునీటి సరఫరా సక్రమంగా రావడం లేదని మల్కాజిగిరి జలమండలి వారు మెయింటెనెన్స్ చేయకపోవడం వల్ల రాఘవేంద్ర నగర్, జవహర్ నగర్ డ్రైనేజీ పైప్ లైన్ ఓవర్ ఫ్లో అయి హెచ్ బీ కాలనీ ఫేజ్-1 వెంకటేశ్వరనగర్ కాలనీ రోడ్లపై చేరి కాలనీవాసుల ఇబ్బందులకు గురి అవుతున్నారని అలాగే హెచ్ బీ కాలనీ ఫేజ్-2 మురుగు నీటితో కలుషితంగా వస్తున్నయాని, కావున ఈ సమస్యలపై తగులు చదివి తీసుకోవాల్సిందిగా కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, ఏఈ వేణుగోపాల్, హెచ్ బీ కాలనీ ఫేజ్-1 %ఉ% ఫేజ్-2 కాలనీల అధ్యక్షులు శివరాం ప్రసాద్ వెంకటాచారి, నిసార్ అహ్మద్ గోరి, దండం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 ( నిజం చెపుతారు ) బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బోడుప్పల్ లో వివిధ డివిజన్ లో జరుగుతున్న అక్రమ సెల్లార్లు మరియు అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణాలు వక్ఫ్ బోర్డులో అక్రమ నిర్మాణాలు, షెడ్ నిర్మాణాలు షట్టర్ల రోడ్డు కబ్జా చేసి నిర్మాణాలు జరుగుతున్న వాటి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సిపిఐ నాయకులు సిహెచ్ మోహన్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభిదత్త సాయి అనాధ ఆశ్రమంలో శిల్పారెడ్డి జన్మదిన వేడుకలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 (నిజం చెపుతాంక)బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా శిల్పా రెడ్డి జన్మదిన సందర్భంగా సామాజిక సేవలో భాగంగా టీమ్ శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని అభిసాయి దత్త ట్రస్ట్ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భాగ్యరాజ్ రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పరిశీలించిన మండల ఏపీవో అధికారి శివకుమార్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 7కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగరావు పల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను పరిశీలించి న ఏపీఓ ఈ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలతో ఎండ తీవ్రంగా ఉన్నదని ఉదయం పొద్దున్నే 7 గంటలకు వచ్చి మధ్యాహ్నం ఒకటి గంటలకు పోవాలని కూలీలకు కోరారు గత వారం చేసిన పనులు కొలతలు చేశారు మరియు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య గారు కూలీలతో మాట్లాడుతూ ఏపీఓ చెప్పినట్లు మనము ఉపాధి హామీ కూలీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరియు ఈ కార్యక్రమంలో సీనియర్ మేటి సుబ్బరాజు గ్రామ కూలీలు పాల్గొన్నారు



# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**- ఎస్సై రేవతి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ( నిజం చెపుతాం)జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఎస్సై రేవతి ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి కూడలి దగ్గర పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించారు.పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 05 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రేవతి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు



పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లోప్రధాని ఫోటో పెట్టాల్సిందే...

**- బోయిన్ పల్లిలో బిజెపి కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 ( నిజం చెపుతాం)రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టి తీరాల్సిందేనని, ఇట్టి బియ్యం ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నారనిబిజెపి నాయకులు డిమాండ్ చేశారు.శనివారం నారాయణపేట మండలం బోయిన్ పల్లి,లక్ష్మీపూర్,చిన్నాజట్రం,అమిరెడ్డి పల్లి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపిణీ చేయడానికి వెళ్లారు.అయితే బోయిన్ పల్లి లో ప్రారంభోత్సవం సందర్భంగా రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టక పోవడంపై బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు.బోయిన్ పల్లి గ్రామం లో రేషన్ బియ్యం సరఫరాలో కిలోకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ 40 రూపాయలు చెల్లిస్తుందనీ , రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10రూపాయలు పెట్టీ సి ఎం.రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి పేరు చెప్పుకుంటు జనాలను మోసం చేస్తున్నారని ప్రధాని ఫోటో పెట్టాల్సిందేనని ఆందోళనకు దిగారు.సి ఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని సిఎం ఫోటోతోనే పంపిణీ చేస్తామని కాంగ్రెస్ నాయకులు వాదనకు దిగారు.దాంతో రెండు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.అధికారులు చర్యలు తీసుకోవాలి :బిజెపి మండల అధ్యక్షురాలు జ్యోతి.కేంద్ర ప్రభుత్వం డబ్బులతో బియ్యం పంపిణీ జరుగుతుందనీ రేషన్ షాపుల్లో ప్రధాని



నరేంద్రమోడీ ఫోటో పెట్టకుండా వ్యవహరిస్తున్న కింది స్థాయి అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల బిజెపి అధ్యక్షురాలు జ్యోతి సాయి బన్న డిమాండ్ చేశారు.అధికారులు ప్రోటో కాల్ పాటించడం లేదని మండిపడ్డారు.రేషన్ షాపుల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో సి ఎం, ఎమ్మెల్యే,కలెక్టర్ ఫోటోలు పెట్టీ ప్రధాని స్థానిక ఫోటో పెట్టక పోవడం దారుణమని అన్నారు. ప్రోటో కాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే బిజెపి ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. బ్యానర్ లో సైతం ప్రధాని మోడీ ఫోటో వేయకుండా రేవంత్ రెడ్డి ఫోటో వేసి జనాలను పిచ్చోల్లను చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని అధికారులను ప్రతి గ్రామంలో నిలదీయాలని కోరారు.

# కార్మికుల హక్కుల కోసం వీరోచితంగా పోరాడాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ( నిజం చెపుతాం)కార్మికులు తమ హక్కుల కోసం వీరోచితంగా పోరాడాలని టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం పిలుపు ఇచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ని మెట్రో గార్డెన్ లో జరిగిన తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభ అధ్యక్షుడు కొత్త పల్లి రవి అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( టి యు సి ఐ అనుబంధం ) రాష్ట్ర రెండవ మహా సభల్లో కొత్తపల్లి రవి మాట్లాడుతూ చరిత్రలో కార్మికులు పోరాడకుండా ఏ హక్కులు సాధించలేదని అన్నారు. ప్రభుత్వాలకు కార్మికుల పై ఎలాంటి ప్రేమ ఉండదని వారికి తెలిసిందల్లా వారిని శ్రమదోపిడి, మోసం ఎలా చేయాలో మాత్రమే నని అది కార్మికులు గ్రహించాలని అన్నారు. కార్మికులు గత సంవత్సరంలో తమ హక్కుల కోసం సమ్మె చేస్తే సమ్మె దగ్గరికి నాటి ప్రతిపక్ష, నేటి అధికార కాంగ్రెస్ మేము అధికారం లోకి వచ్చిన మరుక్షణం మిమ్మల్ని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిం దన్నారు. కానీ నేడు అధికారం లోకి వచ్చి పదహారు నెలలు గడుస్తున్నా రెండు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదనీ ఇది మోసమే కదా అన్నారు. ధనవంతులు తినే సన్న బియ్యాన్ని ప్రతి పేదవాడికి ఇచ్చి మంచి భోజనం చేయమంటున్నాం అని రేవంత్ రెడ్డి అంటున్నారని కానీ సన్న బియ్యం, ఉచిత పథకాలు మాకు అవసరం లేదు, మాకు కనీసవేతనాలు ఇవ్వాలన్నారు.పీఫ్, ఈ ఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్మికుల కాళ్ళు కడిగాడు, కానీ ఒక పక్క నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులకు కనీసం యూనియన్



ఏర్పాటు చేసుకునే హక్కును హరించాడు అని మండిపడ్డారు. కావున మన సమస్యలు పరిస్కారం కావాలన్నా, హక్కులు సాదించుకోవాలన్నా విరోచిత పోరాటాలు చేయాలనీ అందుకు కార్మికులు సిద్ధం కావాలని అందరూటియూసీఐనాయకత్వం లో కలిసి నపిలుపునిచ్చారుఇట్టి మహాసభఅనంతరం మెట్రో గార్డెన్ నుండి కార్మిక ప్రదర్శన ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా నర్సిరెడ్డి చౌక్ వరకు నిర్వహించారు. ఈ మహాసభ లో టియూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. హన్మేశ్, టీపీజీపీడబ్ల్యూ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. అరుణ్ కుమార్ టి యూ సీ ఐ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షకార్యదర్శి లు ఎస్. కిరణ్, బి. నర్సిములు, జిల్లా నాయకులు కె. కాశి నాథ్, టిపిజిపిడబ్ల్యూ యూ నాయకులు ఎదిరింటి నర్సిములు బోయిన్పల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి





జగిత్యాల, ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి,శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వాముల వారి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన సీతారామచంద్ర స్వామి కళ్యాణం ... అనంతరం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్. కార్యక్రమంలో సుమారు 10 కాలనీల మీదుగా తాళమేళాలతో డప్పు వాయిద్యాలతో, కోలాటాల మధ్య, ఎంతో కులాహలంగా కొనసాగింది ఊరేగింపు, గుర్రపు బగ్గిలో సాయిబాబా , పల్లకిలో సీతారామచంద్ర స్వాముల వారిని ఊరేగింపు ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్యక్రమంలో అధ్యక్షులు మధుకర్ రెడ్డి, గుడి కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు వేణుగోపాల్, రత్నవేలు, భాస్కర్ రెడ్డి, వారి కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలను అందించాలి

**- వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 07 (నిజం చెపుతాం)సోమవారం స్థానిక ప్రభుత్వ మాత, శిశు సంరక్షణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎస్ఎన్ సియు, పోస్ట్ ఆపరేషన్, ఇంజక్షన్ వార్డులను పరిశీలించి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వైద్య చికిత్సలు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను సంఖ్యను పెంచాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు



తీసుకోవాలని, అవుట్ పోస్ట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆసుపత్రి వైద్యులు డా. సరోజ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 07 (నిజం చెప్పుతాం)సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అందజేయాలన్నారు. నూతన పథకాలు అమలు, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో కార్యాలయాలలో ఆఫ్ లైన్ విధానంలోనూ దరఖాస్తులను



స్వీకరించాలని, దరఖాస్తుదారులకు రసీదును ఇవ్వాలన్నారు. స్వయం ఉపాధికై రాజీవ్ యువ వికాసం పథకానికి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సన్నబియ్యం పంపిణీ పథకానికి సంబంధించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# రాజ్యాంగ ఫలాలు పొందడం ప్రతి పౌరుడి హక్కు

**- కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 07 (నిజం చెపుతాం)-సారంగాపూర్ మండల పరిధిలోని బోరిగాం,ధని సాయినగర్ తాండ గ్రామాలలో ప్రారంభమైన పాదయాత్ర.- బీజేపి రాజ్యాంగాన్ని అవహేళన పరిస్తుంది.దేశంలోని పౌరులందరికీ రాజ్యాంగ ఫలాలు అందాలని,బీజేపి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తూ,రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని ,కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లాఅధ్యక్షులుకూచడి శ్రీహరి రావు అన్నారు.సోమ వారం రోజున సారంగాపూర్ మండలం లోని బోరిగాం, ధని ,సాయినగర్ తాండ, గ్రామాలలో జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ప్రారంభించారు.గ్రామాల్లోని వీధి వీధికి తిరుగుతూ బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని ఏ విధంగా అవమానపరుస్తుందో ప్రజలకు వివరించారు.దేశ సమగ్రతను కాపాడడంలో బీజేపీ రాజకీయాలు చేస్తోందని న్యాయ్ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ ఐక్యతను చాటి చెప్పారని అన్నారు.పార్లమెంట్ లో బీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అవమానపరిచారని తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పాదయాత్ర ద్వారా బీజేపీ చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల అధ్యక్షులుబొల్లోజు నర్సయ్య,మండల ప్రధాన కార్యదర్శి ముత్యం



రెడ్డి,మార్కెట్ చైర్మెన్అబ్దుల్ ఆది, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్,ఆలూరు ఎఫ్ ఏ సి ఎస్ చైర్మన్ మాణిక్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి మరియు డైరెక్టర్లు పోత రెడ్డి, అహ్మద్ ముక్తార్, సుభాషు రెడ్డి, సారంగాపూర్ మండల సోషల్ మీడియ కన్వీనర్ సాక్ పెల్లి సురేందర్ కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు,నారాయణ రెడ్డి, భోజగౌడ్, కోర్వ నవీన్ రెడ్డి, సత్యం, లక్ష్మణు,దాసరి రమేష్, బట్టు భోజన్న,అశోక్ మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ షాఫీ నాయకులు,కార్యకర్తలు మాజీ సర్పంచ్ లు పోతారెడ్డి,రవీందర్ రెడ్డి,మధుకర్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,సూర్యం తదితరులు మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 07(నిజం చెపుతాం)పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి అన్నారు.నిర్మల్ రూరల్ మండలం నీలయిపేట గ్రామం లో సోమవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ధనవంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ పథకాన్ని పేద,మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కుంట వేణు గోపాల్ ,మాజీ ఎంపీపీ కొరిపల్లి రామేశ్వర్ రెడ్డి ,కుంట పద్మాకర్ ,గాండ్ల విలాస్ ,మాజీ సర్పంచ్ సాయన్న ,తదితరులు ఉన్నారు.



# పసుపు దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు

**- సయ్యద్ అండ్ ఖలీల్ బ్రదర్స్ కనకాపూర్ షాపులో పట్టుబడిన పసుపు దొంగ.**



నిర్మల్ డివిజన్ ప్రతినిధి ,ఏప్రిల్ 7(నిజం చెపుతాం)గత కొన్ని రోజుల నుండి లక్ష్మణ చందా గ్రామంలో మరియు పరిసర గ్రామాల్లో పసుపు పంట దొంగతనం జరుగుతుంది, బొగడ మీది ముత్తన్న తండ్రి మన గంగన్న, నివాసం లక్ష్మణ చందా అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరిగింద. ఆదివారం ఉదయం మాచిట్ల శ్రీను అలియాస్ ముత్యం తండ్రి రాజన్న, నివాసం పొట్టపెల్లి కే గ్రామం అను అతను దొంగతనం చేసిన పసుపు పంటను కనకపూర్ లోని ఖలీల్ మరియు సయ్యద్ ట్రేడర్ షాప్ లో అనుమానస్పదంగా పసుపు పంటను అమ్ముతుండగా పట్టుబడినట్లు ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు. అతని విచరించగా మాచిట్ల శ్రీను తన దొంగతనం చేసిన నేరము ను ఒప్పుకున్నట్లూ, అతని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు.

# "చెలిమి-"మానసికవికాసం

గరిడేపల్లి ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో "మానసిక వికాసం-విద్యార్థుల భవితవ్యం" నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణులు, "డాక్టర్ స్రవంతి" పాల్గొని విద్యార్థులు పరీక్షలు ఎలా రాయాలి, మనకు ఎదురైన సమస్యలను ఎలా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి. అలాగే ప్రతి విద్యార్థి, మానసిక స్తైర్యాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలి అనే అంశంపై, విద్యార్థులతో మమేకమై, వారిలో ఉన్న చిన్నచిన్న భయాలను పోగొట్టి, ఒత్తిడి లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో సవివరంగా తెలియజేశారు. పరీక్ష అంటే భయంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్తు బాగుంటుందని ప్రిన్సిపాల్ జె.ప్రసన్న కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల శివకృష్ణ, విష్ణువర్ధన్,




శైలజ, శాంతి ప్రియ, దామ్లా, మల్లికార్జున్ రెడ్డి, అనిల్, రమేష్, నాగుల్ మీరా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తులం బంగారం ఎగ్గొట్టడం సరికాదు

**- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి: ఏప్రిల్ 07(నిజం చెపుతాం ): గుడిహత్నూర్ మండల కేంద్రంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116/- చొప్పున 50 లక్షల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని మరచిందని అధికారం రాక ముందు ఒక మాట అధికారం లోకి వచ్చిన తరువాత మరో మాట మర్చి ప్రజలను మోసం చేసిందని తులం బంగారం ఇవ్వడం సాధ్యం కాదని చెప్పి పథకానికి టొకర




పెట్టేయడం సరికాదని అన్నారు. అమాయకులు నమ్మి ఓటేశారని వారిని మోసం చేయకుండా వెంటనే తులం బంగారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

గరిడేపల్లి ఏప్రిల్ 7 (నిజం చెపుతాం)రోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 30 మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవికాలంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్య మెరుగు కొరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్యక్రమం నిర్వాహకులు ఫౌండేషన్ సభ్యులు గుగులోతు నరేందర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు వెంకట్రామ్ నాయక్, బాలు నాయక్, నాగరాజు, జేత్రామ్, బచ్చలకూరి మైసలు, చందరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కుల దేవత ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

గరిడేపల్లి ఏప్రిల్ 7 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో పెద్ద గుండు మైసమ్మ తల్లి గుడి శంకుస్థాపన కార్యక్రమం అంగ రంగ వైబోవంగా నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని గ్రామ పురోహితులు రాయపోలు బాబులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజి గౌడ్, మాజీ సర్పంచ్ గురవమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకుడు గుండు నరేష్, గుండు సైదులు, గుండు అంజయ్య, గుండు కాశయ్య, గుండు గురవయ్య, గుండు ప్రవీణ, గుండు వెంకన్న, గుండు వీరస్వామి, గుండు సురేష్, గుండు వీరబాబు, గుండు సైదులు, గుండు రామంజి, గుండు వీరబాబు, గుండు బక్కయ్య, గుండు రవి, గుండు అంజయ్య, గుండు హనుమంతు, గుండు రాముడు, గుండు లక్ష్ముడు, గుండు అంజయ్య, గుండు కాశయ్య, గుండు వెంకటేశ్వర్లు, గుండు



నాగేశ్వరరావు, గుండు యువరాజ్, గుండు వెంకటనారాయణ, గుండు సతీష్, గుండు లక్ష్ముడు, గుడిబండ వాసి గుండు వీరబాబు, గుండు మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితునికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మాడ్గుల ఏప్రిల్ 06 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ అన్నేపాక పెద్దయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది మాడ్గుల స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న పెద్దయ్య ను మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, నాయకులు పులికంటి లక్ష్మయ్య,సీనియర్ యువ నాయకులు సూదిని శరత్ రెడ్డి,యువకులు మెట్టు మహేష్ గౌడ్,అన్నెపాక కిరణ్ తదితరులతో కలిసి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# సన్న బియ్యం దేశానికే ఆదర్శం...చరిత్రలో నిలిచిపోయేలా పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం...

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సన్న బియ్యం దేశానికే ఆదర్శం...చరిత్రలో నిలిచిపోయేలా పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం. ఆర్థిక ఇబ్బందులున్న సంక్షేమ పథకాలకు పెద్దపీట...శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూనగర్ లోని రేషన్ షాప్ లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం అయ్యిందని దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రజాప్రభుత్వం అని రాష్ట్రంలో ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన




కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కేఎన్ రాములు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, శ్రీకాంత్, కుమార్, రంజిత్, నాని, ఎల్లదాస్, దస్తగిర్, జగదీశ్, రాకేష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీపురుగులు మందు అమ్మిన యజమాని పై చర్యలు తీసుకుంటాము

- ఉద్యమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్

హైదరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 7 నిజం చెపుతాంబీఆర్ఎస్ ఆస్ట్రేలియా యూత్ అధ్యక్షుడు వినయ్ సన్నీ గౌడ్ ఆధ్వర్యంలో మెల్బోర్న్ లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యమ కెరటం, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ , సీనియర్ నాయకులు హుజుర్నగర్ ఇంచార్జి ఒంటెద్దు నర్సింహా రెడ్డి సూర్యాపేట మాజీ జడ్పీ చైర్పర్సన్ గుజ్జదీపిక యుగంధర్ రావు పాల్గొని మాట్లాడుతూ యువత విద్యను ఇష్టంగా స్వీకరించి కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగాలు పొంది తల్లిదండ్రులకు సమాజానికి గుర్తింపు తేవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలని కోరారు. అనంతరం ఆస్ట్రేలియాలో ఉన్నటువంటి భారతీయులను కలిసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో




సతీష్, ఉదయ్, సింహా, వినోద్, కత్తుల విక్రమ్, సూర్య రావు, మనీష్ తదితరులు

# ఎంసిహెచ్ గ్రౌండ్ లో గల స్విమ్మింగ్ పూల్ ని పరిశీలించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: ఏప్రిల్07( నిజం చెబుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటీవల స్విమ్మింగ్ పూల్ ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరడంతో, స్పందించిన అధికారులు స్విమ్మింగ్ పూల్ ని అందుబాటులోకి తీసుకూరవడం చాలా అర్షనీయమని,అంబర్ పెట్ ప్రజలు అందుబాటులోకి వచ్చిన ఈత కొలనును ఉపయోగించుకోవాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో సిబ్బంది పల్లె రాజు,షకీల్,సురేష్, ప్రశాంత్,కృష్ణ మరియు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు



# తల్లి బిడ్డ ఆరోగ్యం ఆరోగ్యకర సమాజానికి పునాది

హుజూర్ నగర్ ఏప్రిల్ 7 నిజం చెపుతాం న్యూస్ మండలవైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగగిరి నందు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2025 సంవత్సరానికి తల్లి బిడ్డల ఆరోగ్యం తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి ఈ సంవత్సరం అంతా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించినట్లు తెలియజేశారు. తల్లులు ,నవజాత శిశువుల ఆరోగ్యం వ్యక్తులకే కాక మొత్తం సమాజ శ్రేయస్సుకు ఆధారమని, ఆరోగ్యకరమైన తల్లి ఆరోగ్యకరమైన తరానికి జన్మనిస్తుందన్నారు. ప్రజలు తమ జీవన శైలిలో మార్పులను చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంపాదించుకొని సంతోషంగా జీవించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ .




నూర్జహాన్ బేగంసూపర్వైజర్ చల్ల పద్మఇందిరాల రామకృష్ణఅలివేలు స్వరూప, లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్ మరియమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# యువత స్వశక్తితో ముందుకు వెళ్లాలి...

**- మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**

తుంగతుర్తి ఏప్రిల్ 7 నిజం చెపుతాంతుంగతుర్తి మండల కేంద్రం పరిధి లో రాధ మిల్కీ మష్రూమ్స్ (పుట్టగొడుగుల పెంపకం) ఫార్మ్ తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూర్య తండా మాజీ సర్పంచ్ లాకావత్ యాకు నాయక్, నాయకులు కొండా రాజు, ఫార్మ్ నిర్వాహకులు సామిల్, దేవదానం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# 14వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన తన్నీరు మల్లికార్జునరావు కోల్లపూడి యోహాను

హుజూర్ నగర్ ఏప్రిల్ 7 నిజం చెపుతాం న్యూస్పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారంతో 14 వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి సీఎం సహాయ నిధి నుంచి 60 వేల రూపాయల చెక్కును పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ 14 వార్డ్ ఇంచార్జ్ కోల్లపూడి యోహాన్ అందించడం జరిగిందిలి హుజూర్నగర్ పట్టణం 14వ వార్డుకు చెందిన బైరం వెంకయ్య గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60 వేల రూపాయల చెక్కును పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపుడి యోహాన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది పెద్దలు మల్లికార్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక సీఎం సహాయ నిధి నుంచి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చెక్కులు వస్తున్నాయని మరియు రాజీవ్ ఆరోగ్య భీమా పథకం కింద 10 లక్షల వరకు అన్నిహాస్పటల్లో వైద్యం అందిస్తున్నారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని బాధితుడు పేదరికంలో ఉంటూ అనారోగ్యంతో బాధపడుతున్న బైరం వెంకయ్య కుటుంబానికి తప్పకుండా సహాయం చేసేలా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని గత మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు నుంచి సిపిఎం పార్టీ అభ్యర్థిని నిలబెట్టిన ఇక్కడున్న ఇంచార్జ్ యోహాన్ మరియు పార్టీ నాయకులు అందరూ కలిసి గెలిపించారని ఈసారి పార్టీని నమ్ముకుని కష్టపడ్డ వారికి ప్రతి విషయంలో తప్పకుండా న్యాయం జరుగుతుందని రామస్వామి గుట్ట దగ్గర ఇండ్ల విషయంలో గానీ ప్రభుత్వ ఇచ్చే ఇండ్ల విషయంలో గానీ ప్రభుత్వం ఇచ్చే ఏ పథకంలోనైనా ఈ వార్డు విషయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని మాట్లాడారుఎ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. కోల్లపూడి యోహాన్. పెద్దారపు రామకృష్ణ. దుగ్గి సైదులు. కోల్లపూడి కాంతయ్య. మామిడి అశోక్. కోల్లపూడి ప్రవీణ్. కుడితొటి నిఖిల్ మువ్వా బాబు. మువ్వ నరేష్. ఎడవల్లి వీరబాబు. సలిగంటి గణేష్. కుడితట్టు ఏసు. అంతటి నరసయ్య. కోల్లపూడి మనోజ్. జగదీష్. ఇస్మాయిల్. మహిళలు రాధా. జ్యోతి. కాంతమ్మ. రోజమ్మ. చిన్న పార్వతి. వెంకమ్మ. కమల. సువార్త. వరమ్మ. విజయ్ రాణి. మాదారాణి. నిర్మల. పద్మ. శ్రీవిద్య. చిలక. మంగమ్మ. సుజాత. భాగ్యమ్మ. సుధాకర్. పార్వతి. లింగయ్య. మరియమ్మ. పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల సందర్శించిన అధికారులు





బోనకల్, ఏప్రిల్ 7.నిజం చెపుతాం:బోనకల్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఎ యం ఓ రవికుమార్, మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య , సోమవారం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు, పాఠశాల లో ఉన్న తరగతులను,మధ్యాహ్న భోజనన్ని పరిశీలించారు. అనంతరం పిల్లలతో కలసి మధ్యాహ్న భోజనం చేసి మధ్యాహ భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తాహసిల్దార్ పున్నం చందర్ వంటసామాగ్రిని పరిశీలించారు, విద్యార్థుల పట్టికను హాజరు ను పరిశీలించారు అదే విధంగా పాఠశాల ఆవరణ పరిశుభ్రత,వంటగది ఆవరణ పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# జర్నలిస్టులు,రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించాలి

**ఐజేయు(టీయూడబ్ల్యుజే) జాతీయ సమితి సభ్యులు తమ్మారపు**

**సిపిఐ మండల కార్యదర్శి యంగల**




బోనకల్: ఏప్రిల్ 7, నిజం చెపుతా%శీ:% జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమకారులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించాలని ఐజేయు(టీయూడబ్ల్యుజే జాతీయ సమితి సభ్యులు తమ్మారపు వేంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ప్రజావాణి ప్రత్యేక అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితి గతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ , డబ్ల్యూ జేఎఫ్ నేతలు కోరారు. సిపిఐ, టీ డబ్ల్యూ జేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకతో పాటు తెలంగాణ ఉద్యమకారులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ప్రజావాణి అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయు మండల నాయకులు ఆకెన పవన్, సిపిఐ మండల నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, చిరునోముల కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం

**- అన్ని జిపి ల వీఆర్వోలకు దిశా నిర్దేశం**

బోనకల్, ఏప్రిల్ 7, నిజం చెపుతాం:బోనకల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఇందిరమ్మ మోడల్ డెమో హౌస్, పూర్తయిన సందర్భంగా బోనకల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు సందర్శించారు. ఏ ఈ ,ఆర్ అండ్ బి మోడల్ హౌస్ నిర్మాణం, దశలవారీగా సమయాలను వివరించారు. 75 రోజుల ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని. ఈ నమూనా ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు సూచనల మేరకు నిర్మాణం చేపట్టాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా నూతన గృహాలు మంజూరు అవుతాయని. వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్, అన్నిశెట్టి పున్నం చందర్. ఎంపిడిఓ రూరావత్ రమాదేవి, ఎంపిఓ వీవీఎస్ శాస్త్రి, ఎఇ ఆర్ అండ్ బి శ్రీకాంత్, బోనకల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు.

**- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్.**



భద్రాచలం ఏప్రిల్ 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు సమక్షం లో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం "ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు ", అని అనగా తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ప్రసూతి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహారపు అలవాట్లను, పాటించవలసిన వ్యాయామాలను వివరించారు అలాగే చిన్నపిల్లల మరణాల రేటు ను పరిశీలిస్తే ఎక్కువ శాతం 28 రోజుల లోపు వయస్సు గల శిశువుల మరణాలే ఎక్కువగా ఉన్నాయని కాబట్టి ఆ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి ఈ విషయాలపై అవగాహన ఉండాలని హాజరైన ఉద్యోగులకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజుతో పాటు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్య నారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, డాక్టర్ ఎం. పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా మరియు జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం ...!

- పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు...
- ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్...
- గిరిజన సాంప్రదాయ స్వాగతం..
- గిరిజన సంస్కృతి గొప్పది : గవర్నర్.




భద్రాచలం ఏప్రిల్ 7 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పిఓ కు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ఫోటో దిగి అక్కడున్న వారిని ఆనందింప చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క సొసైటీ సభ్యుల మధ్య చిచ్చు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చిన్నరాయి గూడెం గ్రామంలో గత ఆరు నెలలుగా చిన్న రాయి గూడెం గ్రామస్తులు గిరిజనుల మధ్య గంట అనే వ్యక్తి చిచ్చు పెడుతున్నాడని దాని గురించి మేము అనగా చిన్న రాయి గూడెం గ్రామం మణుగూరు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమ్మక్క సారక్క ట్రైబల్ సొసైటీ సభ్యులలో గత ఆరు నెలల నుండి ఇసుక సప్లై పేరు మీద గంట అనే వ్యక్తి గిరిజన సొసైటీని ఇరువర్గాలను చీల్చి గొడవలు సృష్టిస్తూ నడిచే పనిని అడ్డుకొని గత ఆరు నెలలుగా ఉపాధి లేకోకుండా చేయుటకు కాకుండా గిరిజన గ్రామమైన మా ఊళ్లో ఆయనకు అనుకూలంగా ఉన్న సభ్యులును ఊర్లో రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు మీటింగులు ఏర్పాటు చేస్తూ సభ్యులను రెచ్చగొట్టి కుటుంబాల మధ్య వివాదాలు సృష్టిస్తూ ఊర్లో ప్రశాంతంగా ఉన్న గిరిజన గ్రామాల్లో ఇసుక ర్యాంపు పేరుతో ఎమ్మెల్యే పేరు చెప్పి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ పథకాలు ఊర్లోకి రానివ్వనని బెదిరిస్తున్నాడు ఒక కుటుంబంలో అన్నదమ్ముల మధ్య అక్కాచెల్లెళ్ల మధ్య గొడవలు సృష్టిస్తూ ఊర్లో రెండు వర్గా లుగా చీల్చాడు నా మాట వినని వారు సొసైటీ సభ్యులు ఒక్కొక్కరు 20000 రూపాయలు చొప్పున కట్టి సభ్యులుగా ఒప్పుకోవాలని బెదిరిస్తున్నారు శనివారం రాత్రి 11 గంటల సమయంలో గంటా రమేష్ అనే వ్యక్తి ఊర్లోకి వచ్చి మీటింగ్ ఏర్పాటు చేశారు సొసైటీ సభ్యులైన మేము అక్కరకు మాట్లాడదామని అక్కడ మీటింగ్ దగ్గరకు వెళ్ళగా గంట అనే వ్యక్తి కారును కార్ తీసి స్పీడ్ గా తీసుకుని నడుపుతూ మనుషుల మీదికి రాగా పాపమ్మ అనే వ్యక్తికి కారు తగిలి కాలుకు గాయమైంది ప్రశాంతంగా అన్నదమ్ములగా అక్కాచెల్లెల్లాగా ఉన్న గిరిజన గ్రామంలో జీవనం సాగిస్తున్న మాపై నాన్ ట్రైబు అనే వ్యక్తి మా గ్రామంలో గిరిజనుల మధ్య చిచ్చు పెట్టిన వ్యక్తి ఎంత రమేష్ పై చర్యలు తీసుకొని అతన్ని మా గ్రామానికి రానీయకుండా చర్యలు తీసుకోవాలని మాకు తగిన న్యాయం చేయాలని కోరుకున్నారు చిన్న రాయి గూడెం సమ్మక్క సారక్క సొసైటీ సభ్యులు, కమిటీ సభ్యులు, కుంజాలక్ష్మి తెల్ల వెంకటరమణ శ్యామల మహేశ్వరి కుంజ ఆదిలక్ష్మి పాయం నాగమ్మ మడకం రత్నం సోందే నాగమణి కుంజ నానమ్మ తెల్లం కమల తెల్లం రమణ మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



భద్రాచలం ఏప్రిల్ 7 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం బస్టాండ్ వద్ద స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుంజా ధర్మా మాట్లాడుతూ,"1980 ఏప్రిల్ 6న శ్రీ అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన స్థాపితమైన బీజేపీ పార్టీ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక అని, గత నాలుగు దశాబ్దాలలో పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది" అన్నారు.ప్రస్తుతం భారత రాజకీయ రంగంలో అత్యంత శక్తివంతమైన పార్టీగానరేంద్రమోదీ,నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం, విశ్వాసం %-% అభివృద్ధి %-% సుదీర్ఘ దృష్టి అనే నినాదంతో దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో మరింత శక్తివంతంగా నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నదని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిపాలనా విజయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, మరియు పార్టీ సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములుగా చేయడం లక్ష్యంగా సమావేశాలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, సిహెచ్.వెంకన్న, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, పానిపూరీ శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు సమ్మె బాట




**32 నెల ఏరియల్ తక్షణమే ఇవ్వాలి**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం:- మణుగూరు మున్సిపాలిటీలో పని చేస్తున్నటువంటి కార్మికులకు 32 నెలల ఏరియల్ తక్షణమే ఇవ్వాలని సమ్మె బాట పెట్టారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సమ్మెలో కార్మికుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ మున్సిపాలిటీలలో ఏరియల్ డబ్బులు. పీఎఫ్. ఇన్సూరెన్స్ సౌకర్యం. సకాలంలో కార్మికులకు అందించారని మణుగూరులో మాత్రం కార్మికులకు ఇవ్వాల్సినటువంటి 32 నెల ఏరియల్ ఇవ్వడంలో మున్సిపల్ కమిషనర్. ఎందుకు ఇవ్వటం లేదు తెలవట్లేదని జిల్లాలో ఉన్న కొన్ని మున్సిపల్ కేంద్రాలలో కార్మికులకు ఏరియల్ డబ్బులు అందాయని మణుగూరు కార్మికులకు మాత్రం గత మూడు సంవత్సరాల నుంచి ఇవ్వట్లేదని కమిషనర్లకు ఎన్నోసార్లు దరఖాస్తులు పెట్టి కలెక్టర్ కి స్థానిక ఎమ్మెల్యే కి కూడా మెమోరాండం ఇచ్చారని కానీ నేటికీ ఫలితం లేదన్నారు కడుపు కాలిన కార్మికులు ఏమి గత్యంతరం లేక సమ్మెబాట పట్టారని వారి న్యాయమైన కోరిక పరిష్కారమయ్యే వరకు కమిటీ సంపూర్ణ మద్దతు పలుకుతుందని వారన్నారు. స్థానిక సిఐటియు నాయకులు సత్రపల్లి సాంబశివరావు మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులకు గాడ్స్ మరియు ఇంటి పన్నులు వసూలు చేసిన డబ్బులు ఉన్న అధికారులు మాత్రం కార్మికులకి ఏరియల్స్ ఇవ్వకపోవడం దారుణమని. పని ప్రదేశాలలో పనిచేస్తున్న కార్మికులకు నిత్యవసర వస్తువులు మరియు పనిముట్లు ఇవ్వటంలో కూడా పూర్తి నిర్లక్ష్యంగా మున్సిపాలిటీ అధికారులు ఉన్నారని ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వైఖరి మార్చుకొని కార్మికుల సమస్యలు పరిష్కారం వైపు మార్గం చూపాలన్నారు లేనిపక్షంలో కార్మికులు చేసే పోరాటానికి సీఐటీయూ అనుబంధ సంఘాలు కలుపుకొని కార్మికుల ఆందోళన. పోరాటాలకు మద్దతిస్తామని వారన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు మున్సిపాలిటీ అధ్యక్షులు పల్లపు నాగేశ్వరరావు. సిహెచ్ నరసింహారావు దుర్గయ్య. రమాదేవి. పుల్లయ్య. ఎల్లమ్మ. లక్ష్మీనారాయణ. వేణు. హరీష్. చంద్రయ్య. సాయమ్మ. నరసమ్మ. త్రిమూర్తులు. తదితరులు పాల్గొన్నారు.